# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | మంగళవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 264 | జూలై 30, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ రూట్ మ్యాప్ ను వివరించిన రైల్వేశాఖ చీఫ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యన్. వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా ఏర్పాటు చేయనున్న రైల్వే లైన్.రూ.3500 కోట్లతో 145కి.మీ ఏర్పాటు చేయనున్న రైల్వే లైన్ రూట్ మ్యాప్ పై పలు సూచనలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వాకాటి శ్రీహరి, పర్ణిక రెడ్డి, అధికారులు.

# సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడొద్దు...

- విచారణకు పట్టుబట్టింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే...
- పద్దులపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం రేవంత్
- బీఆర్ఎస్ పై విమర్శలు



హైదరాబాద్ : విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్, యాదాద్రి , భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని ఆయన తెలిపారు. వారి కోరిక మేరకే విచారణ కమిషన్ నియమించామని చెప్పారు. కమిషన్ దగ్గరకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్ పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ వద్దని కోర్టుకు వెళ్లారని సీఎం దుయ్యబట్టారు. సోమవారం శాసన సభలో పద్దులపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....విద్యుత్ కొనుగోళ్ల అంశంపై విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పింది.. కానీ కొత్త కమిషన్ చైర్మన్ ను నియమించాలని చెప్పిందని గుర్తు చేశారు. విచారణ కమిషన్ కు కొత్త చైర్మన్ ను ఇవాళ సాయంత్రంలోగా నియమిస్తామని తెలిపారు. "తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారు.వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్.ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉంది.కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారు. 53.46శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారు..ఆనాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయండి.ఆనాడు నేను సభలో మాట్లాడితే నన్ను సభ నుంచి మార్షల్స్ తో బయటకు పంపించారు.సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారు... అవి ప్రయివేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయి. వీళ్ల ఏలుబడిలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమే.పవర్ ప్లాంట్స్ కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో వీళ్ల తెలివి ప్రదర్శించారు.గంపగుత్తగా బీహెచ్ఎల్ కాంట్రాక్టు అప్పగించారు..బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం వీళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారు. అందులో వేలకోట్ల ఫ్రాడ్ జరిగింది.విచారణలో అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారు.2400 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు టెండర్ వేస్తే సూపర్ క్రిటికల్ టెండర్ పిలిస్తే కొరియన్, బీహెచ్ఈఎల్, మరో కంపెనీ పాల్గొన్నాయి.అక్కడ 18శాతం లెస్ కు బీహెచ్ఈఎల్ పనులు దక్కించుకుంది.ఇక్కడ కూడా 18శాతం లెస్ కు పనులు చేసే అవకాశం ఉన్నా.. ప్రాజెక్టును నామినేషన్ పై బీహెచ్ఈఎల్ కు అప్పగించారు. అందులో దాదాపు 8వేల కోట్లు కుంభకోణం జరిగింది భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీ తో గుజరాత్ లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో ఉన్నా ఉల్లంఘించారు.

ఇండియా బుల్స్ నుంచి వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారు.భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదు..

వీళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది.రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి. వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశాం.దొరికిపోయామని అర్థమైంది కాబట్టే కమిషన్ పై ఆరోపణలు చేశారు..కావాలన్నది వాళ్లే... సెగ తగలగానే వద్దన్నది వాళ్లే..తిన్నింటి వాసాలులేక్కబెట్టే లక్షణాలు మాకు లేవు. మీ వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పండి..." అని సీఎం సవాల్ విసిరారు.

# సింగరేణి పాఠశాలల్లో సీబీఎస్ఈ బోధన

- ది సింగరేణి కాలరీస్ కంపెనీ
- సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు
- దరఖాస్తును పరిశీలిస్తున్నకేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ
- త్వరలోనే సింగరేణి పాఠశాలను పరిశీలించనున్న కేంద్ర బృందం
- వచ్చే ఏడాది నుండి ప్రయోగాత్మకంగా ఆర్జీ-2 సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో
- సీబీఎస్ఈ బోధన ప్రారంభం
- ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడి

సింగరేణి భవన్ : సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు గల మరింత నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆదేశంతో సింగరేణి పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విద్యా బోధనను ప్రవేశపెట్టడానికి యాజమాన్యం ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. తొలుతగా రామగుండం-2 ఏరియాలోని యైటింక్లైన్ కాలనీలో ఉన్న సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రవేశ ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమైంది.ఈ మేరకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్( సీబీఎస్ఈ)కు దరఖాస్తు సమర్పించింది. ఈ విషయాన్ని ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సెకండరీ విద్య విధానం నుండి సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) విధానంలోకి సింగరేణి పాఠశాలల్లో బోధన జరుపుకోవడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని రాష్ట్ర విద్యాశాఖ నుండి ఒక అనుమతి లేఖను(నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్) కూడా సింగరేణి సంస్థ పొందింది. ఈ లేఖను జతపరుచుతూ సీబీఎస్ఈ బోర్డుకు గత వారం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించింది. తమ పాఠశాలలో వచ్చే ఏడాది నుండి సీబీఎస్ఈ బోధనకు అనుమతి ఇవ్వాలని సింగరేణి సంస్థ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖను కోరింది.ఈ లేఖను స్వీకరించిన కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ప్రధాన కార్యాలయం నుంచి త్వరలోనే ఒక ఉన్నతస్థాయి బృందం సింగరేణి పాఠశాల పరిశీలనకు రానుంది. ఆ బృందం వారు సింగరేణి పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న తరగతి గదులను, పాఠశాల క్రీడా మైదానం , ప్రయోగ శాలలు, ఇతర మౌలిక వసతులు తదితర అన్ని అంశాలను పరిశీలించి తమ శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తారు. ఈ పని రానున్న మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. అనంతరం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇక్కడి వసతులపై సంతృప్తి చెందినట్లయితే ప్రాథమికంగా రామగుండం-2 ఏరియాలోని సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రారంభించేందుకు అనుమతించే అవకాశం ఉంది. ఇదే పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే.కార్మికుల పిల్లలకు అత్యుత్తమ విద్య కోసం సీబీఎస్ఈ బోధనను సింగరేణి పాఠశాలల్లోని విద్యార్థులకు అందించాలని సంస్థ ఛైర్మన్ భావించారు. మొదట సెక్టార్-3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభించాలని, అనంతరం శ్రీరాంపూర్ ఏరియాలోనూ దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే సింగరేణిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలను ఆధునికీకరణ ప్రక్రియ ప్రారంభించారు. మౌలిక సదుపాయాలు, కంప్యూటర్లు, ల్యాబ్ తదితర సౌకర్యాల కోసం అవసరమైన అనుమతులు జారీ చేశారు. ఈ మేరకు సింగరేణి విద్యా శాఖ పర్యవేక్షణలో సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. సింగరేణి పాఠశాల్లో సీఈఎస్ఈ బోధనకు చొరవ తీసుకున్న సంస్థ ఛైర్మన్కు కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.

# సీఎంను, మంత్రి సురేఖను కలిసిన విద్వత్ సభ ప్రతినిధులు



హైదరాబాద్ : తెలంగాణ విద్వత్ సభ ఆధ్వర్యంలో పంచాంగకర్తలు, సిద్ధాంతులు ధర్మశాస్త్రాలకు అనుగుణంగా చర్చించి, నిర్ణయించి, ఆమోదించిన విశ్వావసునామ సంవత్సరం 2025-26 పండుగల జాబితాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అసెంబ్లీలోని వారి కార్యాలయంలో, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారికి జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో విద్వత్ సభ బాధ్యులు అందించారు. ఈ సందర్భంగా విద్వత్ సభ బాధ్యులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సురేఖ అభినందించారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రాధ్యాతనిస్తూ విద్వత్ సభ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశాంసనీయమైనవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వారికి ఏ అవసరం వచ్చినా తీర్చాలని దేవాదాయ శాఖకు సీఎం సూచించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పండుగల నిర్వహణలో ఎలాంటి అనిశ్చితి తలెత్తకుండా పండుగల జాబితాను నిర్ధారించి అందించిన విద్వత్ సభను మంత్రి సురేఖ అభినందించారు. వారి కృషి ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు,భద్రకాళి దేవాలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, యాదాద్రి దేవస్థానం చైర్మన్ నర్సింహామూర్తి, ప్రధానార్చకులు నర్సింహాచార్యులు, తెలంగాణ విద్వత్ సభ కార్యదర్శి శ్రీ దివ్యజ్ఞాన సిద్ధాంతి, కోశాధికారి ఎంవిఆర్ శర్మ (దర్శనం శర్మ), వేదంపండితులు నటరాజ శర్మ, సాయి దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలపై సర్కార్ ఫోకస్

- 33 జిల్లాల కలెక్టర్లకు CS కీలక ఆదేశం..!

హైదరాబాద్ : వీలైనంత తొందరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ కసరత్తును ప్రభుత్వ యంత్రాగం స్పీడప్ చేసింది. ఈ క్రమంలోనే వచ్చే నెల (ఆగస్ట్) 2, 3 తేదీల్లో ప్రతి జిల్లా నుండి ఐదుగురికి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఈసీ శిక్షణ ఇవ్వనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఆదేశాలు జారీ చేశారు.కాగా, ఈ ఏడాది జనవరిలో గ్రామ పంచాయతీల పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ లేకపోవడంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తోంది. దీంతో వీలైనంత తొందరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అయితే, పాత బీసీ రిజరేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారా లేక.. రాష్ట్రంలోని బీసీ ఓటర్లను లెక్కించి బీసీ కమిషన్ ఇచ్చిన నివేదికగా ఆధారంగా ఎన్నికలు కండక్ట్ చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.

## ఆగస్టు 2 న పదోన్నతి పొందిన 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం సమావేశం



హైదరాబాద్ జూలై 29:: రాష్ట్రంలో ఇటీవల పదోన్నతి పొందిన దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆగస్టు 2వ తేదీన సమావేశం కానున్నారు. ఆగస్టు రెండవ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఈ సమావేశ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు సాయంత్రం సంబంధిత ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిజిపి జితేందర్, ఎస్సీ డెవలప్మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత పెద్ద సంఖ్యలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని, ఈ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరితో ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడేందుకు ఆగస్టు రెండవ తేదీన ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎల్బీ స్టేడియంలో దాదాపు 30 వేల మందికి రైన్ ప్రూఫ్ టెంటు సౌకర్యం కల్పించాలని, వివిధ జిల్లాల నుంచి వచ్చే ఉపాధ్యాయులకు తగు పార్కింగ్ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో కావలసిన మంచినీరు పారిశుధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.

# మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కు మాతృవియోగం

**– అంత్యక్రియలకు హాజరై పాడే మోసిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్**
**– పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 29: భారత రాష్ట్ర సమితి చేర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 3వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మంగోలు చంటి మాతృమూర్తి మంగోలు పుష్ప (52)ఆదివారం తెల్లవారుజామున గుండె పోటుతో అకస్మాత్తుగా తుదిశ్వాస విడిచారు. దీంతో చంటి ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ చంటి స్వగృహానికి చేరుకుని వారి మాతృమూర్తి పుష్ప పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆమె మృతిపట్ల వారు సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్, ఎర్రోళ్ల శ్రీనివాస్ పాడేమోశారు. సమాచారం తెలుసుకున్న జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పుష్ప మృతిపట్ల దిగ్బంది వ్యక్తం చేసి ఫోన్ లో చంటిని పరామర్శించి ఓదార్చచారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంత్యక్రియలకు హాజరైన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు, పార్ధిహదేహాన్ని సందర్శించి చంటి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించి కన్నీటి వీడ్కోలు పలికారు.

## మరో సేవతో ముందడుగు వీణవంక మండలంలోని మనసున్న మహారాజు ప్రశాంత్ పటేల్

**– ఈ రోడ్డు ఇంత అద్వానమా**



తెలంగాణ కెరటం హుజురాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై 29: వీణవంక మండలంలోని లసుమ్మక్కపల్లి ప్రధాన రహదారిపై గత 10 రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్డు బురద మయంగా మారింది. అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ తన సొంత ఖర్చులతో నాలుగు ట్రాక్టర్లు, రెండు టిప్పర్ల మొరం తీసుకువచ్చి , శుభ్రం చేశాడు. మొరం పోసేవారు లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయవలసిన నాయకులు పట్టించుకోవడం లేదు.యువ నాయకుడు ముందుకు వచ్చి తన సొంత ఖర్చుతో, చేయించాడు.

## వడివడిగా వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్

**– రూట్ మ్యాప్ పై రైల్వే అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు**



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి జులై29: దక్షిణ తెలంగాణలో మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పాటులో కీలకమైన 'వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్' రూట్ మ్యాప్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైల్వే శాఖ అధికారులకు సూచనలు చేశారు. దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యన్ , ఇతర అధికారులు సోమవారం సాయంత్రం అసెంబ్లీ విరామంలో సీఎంని ఆయన కార్యాలయంలో కలిసి, వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ రూట్ మ్యాప్ ను ప్రెజెంట్ చేశారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా మొత్తం 145 కిలోమీటర్ల మేర సుమారు రూ.3500 కోట్లతో ఈ రైల్వే లైన్ నిర్మించనున్నారు.వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్' ప్రణాళికల్ని వడివడిగా పూర్తిచేసి, పనులు చేపట్టే దిశగా రైల్వే శాఖకు సహకరించాలని ఆర్ అండ్ బీ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి , మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి , రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వరం పల్లి గ్రామంలో షూటింగ్ జరుపుకుంటున్న ఉమా క్రియేషన్స్ బృందం.








తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 29: కామారెడ్డి రెండవ వార్డు కౌన్సిలర్ సుతారి రవి ఆధ్వర్యంలో రామేశ్వరం పల్లెలో న్యూ సాంగ్ పై షూటింగ్ ప్రారంభిస్తున్న ఉమా క్రియేషన్స్ బృందం.ఈ సాంగ్ చిత్రీకరణ జరుగుతుంది. ఈ సాంగ్ అతి త్వరలో పూర్తి చేసుకొని మీ ముందుకు రాబోతుంది.

ఈ సాంగ్ లో నటిస్తున్న హీరో మధు చెట్టుకూరి, హీరోయిన్ మనసా చెట్టుకురి, కొరియోగ్రాఫర్ క్రాంతి, కెమెరామెన్ కిరణ్ కుమార్, సపోర్టింగ్ క్యారెక్టర్ తేజు, ఈ సాంగులో పాల్గొన్న డాన్సర్స్ , హానిజా, శ్రావణి,శ్రీజ, హేమలత, నక్షత్ర, పాల్గొన్నారు. ఈ సాంగ్ కి సహకరించిన రామేశ్వరం పల్లి ప్రజలకు, యువతకు, ఉమా ఉమా క్రియేషన్స్ బృందం తరఫున వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## డెంగ్యూ జ్వరంతో ఇంటర్ విద్యార్థి మృతి



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 29: డెంగ్యూ జ్వరంతో ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. సూరారం గ్రామానికి చెందిన కుమ్మరి నిఖిల్ (17) హైదరాబాదులో ఇంటర్ చదువుతున్నాడు. ఐదు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా బంధువులు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించారు. ప్లేట్లెట్స్ తగ్గిపోవడంతో తీవ్ర అవస్థకు గురై చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు కలుపుకున్నాయి.

## దూల్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గద్దల మహేందర్



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జులై(29): దూల్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గద్దల మహేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం కల్పించిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి, మరియు చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, ఈ ఎన్నికకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల సాయిలు, మరియు పార్టీ మిత్రులు ప్రజలకు, కృతజ్ఞతలు తెలుపుతూ, ఎన్నిక సందర్భంగా ప్రజలకు పార్టీకి అనుసంధానంగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పార్టీ ఎదుగుదలకు నిరంతరం శ్రమిస్తూ, ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తానని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు.

## (సీఎం ఆర్ ఎఫ్) లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 28: కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్) చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

## నీటి గుంతలో పడి బాలుడు మృతి




తెలంగాణ కెరటం ( లికౌటాల), జులై 29: బెజ్జూర్ : మండలంలోని మర్తిడి గ్రామంలో విషాద సంఘటన చోటు చేసుకుంది. నీటి గుంతలో పడి బాలుడు మృతి చెందినట్లు బెజ్జూర్ ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, బెజ్జూరు మండలం మర్తిడి గ్రామానికి చెందిన షిఫాన్ అలీ 6 సంవత్సరాల బాలుడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు సోమవారం సాయంత్రం ఆటాడుకుంటూ నీటి గుంతలో పడి మృతి చెందినట్లు మృతుని తండ్రి యూసుఫ్ అలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ (జులై29)శ్రీవాణి సాంస్కృతిక సంస్థ నిర్వహిస్తున్నటువంటి రాష్ట్ర పౌరాణిక నాటక పోటీలలో భాగంగా రెండవ రోజు జ్యోతి ప్రజల్వన కార్యక్రమంలో పాల్గొన్న షాద్నగర్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎలగమోని అంజయ్య యాదవ్ గారు,కౌన్సిలర్ యుగంధర్ గారు, మున్సిపల్ కమిటీ చైర్మన్ కొండూటి నరేందర్ గారు, వైస్ చైర్మన్ ఎమ్మెస్ నటరాజ్ గారు ,మరియు బిజెపి నాయకులు అందె బాబయ్య గారు,పాల్గొన్నారు



ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా జవహర్ నగర్ లో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సతీమణి బట్టి నందిని, టిపిసిసి ఉపాఅధ్యక్షులు జంగయ్య యాదవ్, పలువురు ప్రముఖులు గ్రామదేవతలను దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దుర్గామాత ఆలయంలో చోరీ



తెలంగాణ కెరటం, జనగామ జిల్లా ప్రతినిధి, జూలై29: జనగామ జిల్లా, బచ్చన్నపేటమండలంలోని వి ఎస్ ఆర్ నగర్ ( కట్కూరు ) గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ఆదివారం రాత్రి దొంగలు అమ్మవారి నగలు మరియు నగదు దొంగిలించినట్లు ఆలయ పూజారి మధు తెలిపారు రోజువారీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం గుడి దుర్గామాత గుడికి వెళ్లి చూడగా డోర్ తాళాలు పగలగొట్టిన విషయం గ్రహించి గ్రామస్తులకు బచ్చన్నపేట ఎస్సై సతీష్ కు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించరు అనంతరం ఆలయ పూజారి ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

# సేవలకు గుర్తింపు గా సన్మానం

**– నూతన కార్యదర్శికి శాలువాతో ఘన సన్మానం**



తెలంగాణ కెరటం( కౌటాల ) జులై 29 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ కృష్ణమూర్తి బదిలీ పై మంచిర్యాల జిల్లాకు వెళుతున్న సందర్భంగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం సభ్యులు సన్మానించారు. మరియు కొత్తగా సిర్పూర్ టి పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించిన తిరుపతిని కూడా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖిజార్ హుస్సేన్, మాజీ ఉప సర్పంచ్ తోట మహేష్, మాజీ కొ ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అఖిల్, మాజీ వార్డు సభ్యులు ఇఫ్భాత్ హుసేన్, మొయిజ్, నాయకులు మోహన్, తిరుపతి, సంతోష్, అస్లం బిన్ అబ్దుల్లా, సునీల్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది శేఖర్, రాజేశ్వర్, దుర్గేష్, శ్యామ్ రావు, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహితుల ప్రగాఢ సానుభూతి



తెలంగాణ కెరటం, జూలై 29, మందమర్రి మందమర్రి 3వ జూన్ ఏరియాకు చెందిన దాసరి శంకర్ ఇటీవల గుండెపోటుతో చనిపోవడం జరిగింది. సోమవారం అతని బాల్య స్నేహితులు 95-96 టెన్త్ బ్యాచ్ ప్రగాఢ సానుభూతి తెలిపి 26 వేల రూపాయలు శంకర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. భార్య జ్యోతి. ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమం లో టి రవికుమార్, వి శ్రీనివాస్, జె కుమార్, కే చంద్రమోహన్, ఆర్ కుమార్, కే చారి, కడారి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## నారాయణఖేడ్ ఈ తక్షిల ఎక్సెలెన్స్ ఆఫ్ స్కూల్ లో బోనాల పండుగ వేడుకలు






తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూలై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో ఆషాఢమాసం సందర్భంగా ఖేడ్ జుజాల్పూర్ పట్టణంలోని ఈ తక్షిల స్కూల్లో శనివారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అమ్మ వారి అలంకరణ, వేషధారణలో డప్పు చప్పుడ్లతో నృత్యాలతో, మేళతాళాలతో బయల్దేరి బెల్లం, నైవేద్యంతో కూడిన బోనాన్ని అమ్మ వారికి సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శరత్ మాట్లాడుతూ ఆషాఢమాసంలో వచ్చే పండుగలలో అతి ముఖ్యమైన బోనాల పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది,ఆషాడ మాసంలో పిల్లలకు కొన్ని రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది, అలాంటి వ్యాధులు రాకుండా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ.... ఈ బోనాల పండుగను నిర్వహిస్తూ ఉంటారు అదే మాదిరిగా మన పిల్లలందరూ బాగుండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను. అనాదిగా వస్తున్న ఆచార సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రాచీన సాంప్రదాయాలను కాపాడాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి కాలంలో బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తూ, కులమతాలకు అతీతంగా బోనాల ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్/ ప్రిన్సిపల్ పాఠశాల, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా బోనాల పండుగను జరుపుకున్నారు

## ఆటో కార్మిక సేవాసమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



తెలంగాణ కెరటం, జూలై 29, మందమర్రి మందమర్రి పట్టణం లోని ఊరు మందమర్రి చెందిన భూనేని దూనా చారి లక్ష్మి దంపతుల అకాల మరణం వల్ల ఇద్దరు ఆడపిల్లలకు అర్చన అభిలాషలకు ఆటో కార్మిక సేవా సమితి మందమర్రి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మొయ్య రాంబాబు మాట్లాడుతూ ఆపదలో, కష్టంలో ఉన్నవారికి ఆటో యూనియన్ ఎప్పుడు ముందు ఉంటుందని అన్నారు .

ఈ కార్యక్రమంలో , పాల్గొన్న వారు, మొయ్య రాంబాబు నేరెళ్ల వెంకటేష్ రామ్ శేఖర్ బత్తిని రాజేశం శివమణి రమేష్ బండారి మల్లేష్ బుద్దే శ్రీనివాస్ సముద్రాల శీను పంబాల శ్రీనివాస్ భూకాల సంతోష్ కుమార్ బొల్లు రవి కొత్తపెల్లి రాజు బండారి శంకర్ దులిశెట్టి సతీష్, ఉప్పరి తిరుపతి చొప్పరి లక్ష్మణ్ సిల్వర్ శంకర్ కొంగ మల్లేష్ దుర్గం రవి , దుర్గం రాయమల్లు, శివార్ల రాజు, సిలివేరు సతీష్, రెడ్డి సతీష్ అవునూరి రాంబాబు, కోట శ్రీనివాస్, మట్టిపల్లి శ్రీనివాస్, సిరిపురం రవి, డెడ్లీ మహేందర్,కనుకుంట్ల శ్రీనివాస్, కొప్పుల సంజీవ్ అట్టెం భీమ్ ఆకుల శ్రీనివాస్, బండి తిరుపతి గౌడ్, చిల్లరవి మామిడి క్రాంతి, దుర్గాప్రసాద్, బర్ల రవి ట్రస్ట్ మెంబర్లు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశిస్సులు ప్రజలందరిపై ఉండాలి..

**– బోడుప్పల్ బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న తోటకూర వజ్రెష్ యాదవ్**



మేడ్చల్ మల్కాజ్గిరి / బోడుప్పల్, జూలై 29 (తెలంగాణ కెరటం) ఆదివారం నాడు బోడుప్పల్ బోనాల పండుగ సందర్భంగా బోడుప్పల్ బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. గ్రామ దేవతల దయ ప్రజలందరిపై ఉండాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయమని అన్నారు. ఊరి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా గ్రామ దేవతలు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారనే నమ్మకంతో ప్రజలు ఏటేటా గ్రామ దేవతలకు బోనం సమర్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, నాయకులు పోగుల వీరారెడ్డి, కొత్త కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవతలకు పూజలు..

**– జవహర్ నగర్ లో ఉపముఖ్యమంత్రి భార్య మల్లు నందిని.**



కాప్రా/ జవహర్ నగర్, జులై 29 (తెలంగాణ కెరటం) మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం నాడు నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భార్య మల్లు నందిని, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ లు పాల్గొని గ్రామదేవతలకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. రాబోయే రోజుల్లో జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిసర ప్రాంతాలలో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా అమ్మవారిని కోరుకున్నట్లు తెలియజేశారు. జవహర్ నగర్ ప్రజలు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్నట్లు వారు తెలిపారు. వారితోపాటు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, జవహర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్త, కుతాడు సాయి, వేణు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత రుణమాఫీ నేడు 12 గంటలకు విడుదల.

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 29: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ రెండవ విడుత నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30వ తేదీన (మంగళవారం) మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనుందని కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల, రైతుల, అధికారుల సమక్షంలో రెండో విడుత రుణమాఫీ రూ. 1.50 లక్షల కార్యక్రమం నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ రుణమాఫీ కార్యక్రమానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

## వాహనదారులు హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 29 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో సోమవారం బాల్కొండ మండల ఎస్సై, యాసిర్ అరాఫత్, హెడ్ కానిస్టేబుల్ జయవంతరావు రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. పలు వాహనాలకు సరియైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్, నంబర్ ప్లేట్లు లేకపోవడంతో పలు వాహనాలకు జరిమానాలు విధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాల్కొండ మండల ఎస్సై యాసిర్అరాఫత్ మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్, వాహన కాగితాలు, ఇన్సూరెన్స్ సౌకర్యం కలిగి ఉండి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ఇంటికి క్షేమంగా చేరుకోవాలని, సరియైన పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేసి జరిమానాల బారిన గురికా వద్దని బాల్కొండ మండల ఎస్సై, యాసిర్ అరాఫత్ వాహనదారులకు సూచించారు.

## ప్రమాదమే అని తెలిసిన పట్టించుకోని విద్యుత్ అధికారులు

**– అసలే వానకాలం.. పట్టుకుంటే ప్రమాదం..**
**– తెలిసిన పట్టించుకోని విద్యుత్ అధికారులు.**



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జులై 29 మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బుజరంపేట గ్రామంలో విద్యుత్ వైర్లు వేలాడుతున్నట్టు కనిపించిన, లైన్మెన్ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని బుజరంపేట గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. విద్యుత్ వేరు కిందికి వేలాడుతుంది సారు జర వచ్చి సరి చేయండి అని లైన్మెన్ కు గ్రామస్తులు మొర పెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వర్షాకాలం నేపథ్యంలో ఏ ఊరిలో వచ్చిన సమస్య ఉన్న అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని చెప్పిన వారి ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి బుజరంపేట గ్రామంలో వేలాడుతున్న కరెంటు వైర్లను సరి చేయాలన్నారు. ఏఈ వివరణ. బుజరంపేట గ్రామంలో విద్యుత్ కిందికి వేలాడుతున్న విషయమై ఏ ఈ ని ఫోన్ ద్వారా వివరణ కోరగా లైన్ మెన్ కు డబ్బులు ఇచ్చి సరి చేయించుకోవాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారు.

## ప్రపంచంలోనే తొలి కార్బన్ ఫైబర్ హైస్పీడ్ రైలు

కార్బన్ ఫైబర్ తో ప్రపంచంలోనే తొలి హైస్పీడ్ ప్యాసింజర్ రైలును చైనా తయారు చేసింది. ఇది సంప్రదాయ రైళ్ల కంటే చాలా తేలికైంది. దీనిని సెట్రోవో 1.0 పేరుతో పిలుస్తున్నారు. తూర్పు ప్రావిన్స్ షాన్ డాంగ్ లోని కింగ్ డావోలో ఈ రైలును ఆవిష్కరించారు.

## మాజీ మంత్రి ముకేశ్ గౌడ్ (5) వ వర్ధంతి సంస్మరణ సభలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 28: హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మాజీ మంత్రి ముకేశ్ గౌడ్(5)వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ముకేశ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్...

## రోడ్డుపై గుంతల పూడ్చివేత: ఖేడ్




తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 29 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశాలతో నారాయణఖేడ్ పట్టణంలోని శివాజీ చౌక్,రాజీవ్ చౌక్ వద్ద ఏర్పడిన గుంతలను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ వైస్ చైర్మన్ దారం శంకర్ సోమవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి పూడ్చి వేయించారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికల బరిలో కర్క సంతోష్ రెడ్డి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 29: ాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని జనగామ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి కర్క సంతోష్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. జరగబోయే యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ముఖ్య కార్యకర్తలు ఉద్దేశించి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికల్లో పాల్గొనే విధంగా సమాచారం ఇవ్వాలని ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులకు అందే విధంగా కార్యకర్తలకు పనిచేయాలని ఆయన సూచించారు..

## పాము కాటు వేయడంతో మహిళా రైతు మృతి

తెలంగాణ క్రితం పిట్లం ప్రతినిధి జూలై 29 : కామారెడ్డి జిల్లా పిట్ల%శ్% మండలం కంబాపూర్ గ్రామానికి చెందిన శశికళ (58)కు సోమవారం మధ్యాహ్నం తన పొలంలో పనిచేస్తుండగా పాము కాటు వేసింది. చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. శశికళ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఏఎంసి చైర్మన్ పదవి భారీగా ఆశావాహులు




తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 29 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి భారీ ఆశావాహులు పోటీలో ఉన్నట్లు సమాచారం. అయితే చైర్మన్ పదవి (ఎసి ) రిజర్వ్ డ్ కేటాయించారు

.దాంతో కాంగ్రెస్ పార్టీ నుంచి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు పోటీ పడుతున్నారు ఇందులో జయరాజ్, కృష్ణ, సాయిలు, స్వామిదాన్, అమృత్,శ్రీకాంత్,సాయిలు,చైర్మన్ పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు అయితే. వీరిలో ఎవరికి పదవి దక్కుతుందో వేచి చూడాలి మరి.

## మెదక్ నియోజకవర్గానికి సంబంధించి సిఎంఆర్ఎఫ్.

**– చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 29: మెదక్ నియోజకవర్గనికి చెందిన వివిధ గ్రామాల లబ్ధిదారులకు పలు అనారోగ్య సమస్యలతో కార్పోరేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందించారు.మెదక్ నియోజక వర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన 126 మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజలు అనారోగ్యానికి గురయి ఉన్నత వైద్యం పొందిన వెంటనే సిఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆసుపత్రి ఖర్చులను అందించడంజరిగిందని,భవిష్యత్ లో సైతం మరింత మందికి సిఎం రిలీఫ్ ఫండ్ నుండి మరింత సహాయం చేస్తామని ఎమ్మెల్సీ తెలిపారు.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హవేలి ఘనపూర్ మాజీ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి,శ్రీను నాయక్, యామి రెడ్డి,సాయగౌడ్,పుల్సింగ్,రమేష్,మాజీ ఎంపీటీసీలు మంగ్య నాయక్,భారాస మండల పార్టీ యువ నాయకులు ప్రశాంత్,సంతోష్ గౌడ్,రంజిత్ నాయక్,తరుణ్ నాయక్,సుభాష్ నాయక్,గణేష్, బాలేష్ తదితరులు ఉన్నారు.

## రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 29 : నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామంలో కటకం శమంత్ రెడ్డి అనే రైతు కు చెందిన ఆరు ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలను సోమవారం రోజున ఏర్గట్ల మండల ఉద్యానవన శాఖ అధికారి రుద్ర వినాయక్, ప్రీ యూనిక్ కంపెనీ ఏర్గట్ల.మండల క్లస్టర్ అధికారి ప్రేమ్ సింగ్ తో పాటు, రైతు మొక్కలు నాటి ఆయిల్ ఫామ్ పంట సాగును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి రుద్ర వినాయక్, ప్రీ యూనిక్ కంపెనీ క్లస్టర్ అధికారి ప్రేమ్ సింగ్ లు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటపై రైతులు ప్రత్యేక దృష్టి సారించి సాగు చేసి అధిక దిగుబడులు, లాభాలు పొందాలన్నారు. ఆయిల్ పామ్ పంటలను సాగు చేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎకరానికి 9,000 రూపాయల ను మొక్కలను, ఎరువుల కోసం 4,200 రూపాయలను అంతర పంటల పెట్టుబడి సహాయం కోసం సబ్సిడీ నాలుగు సంవత్సరాల వరకు నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని వారు తెలిపారు. గత 2022లో నాటిన ఆయిల్ ఫామ్ సాగు మొక్కలకు గెలలు వస్తున్నాయని, ఎదుగుదల దృష్టిలో పెట్టుకొని వాటిని రైతులతో తీసివేయిస్తున్నామని, వచ్చే సంవత్సరం నుండి నూనె తీయడానికి ఉపయోగించుకోవచ్చు అన్నారు. వచ్చే సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా సరిహద్దు గ్రామం పాక్పాట్ల లో ఆయిల్ ఫామ్ ఆయిల్ మిల్లింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 15 నుండి 20 కిలోమీటర్ల దూరం చొప్పున కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి, నేరుగా రైతుల నుండి సేకరిస్తామని వారు తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు ఏమైనా అనుమానాలు ఉంటే ఉద్యానవన శాఖ అధికారి రుద్ర వినాయక్ సెల్ నెంబర్ 8977713982 కు సంప్రదించి, ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులు ఫోన్ ద్వారా కూడా సంప్రదించవచ్చని కోరారు.


## నేడు వనమోత్సవ కార్యక్రమం విజయవంతం చేయండి.

**– మామిడి దేవేందర్ రామాయంపేట మున్సిపాలిటీ కమిషనర్.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 29: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మధుర గార్డెన్ వెనుక వెంకటగిరి వెంచర్లో మున్సిపాలిటీ స్థలంలోని వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ దేవేందర్ తెలిపారు. వెంచర్లు మొక్కలు నాటడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి తప్పకుండా అందరూ హాజరుకావాలని అధికారులను కోరారు.




## నేడు ప్రపంచ పులుల దినోత్సవం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 29: పెద్దపులి ఈ పేరులోనే గొప్పతనం నడకలో రాజసం వేటలో గాంభీర్యంతో అడవికి రారాజుగా వెలుగొందే పెద్ద పులుల అంటే అందరికీ మక్కువ.దేశవ్యాప్తంగా 2,967 పులులుప్రపంచవ్యాప్తంగా పులుల సంఖ్య 4 వేల వరకు ఉండగా అందులో డెబ్బై శాతానికి మించి మన దేశంలోనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా 53 పులుల అభయారణ్యాలు ఉన్నాయి. 2006లో దేశంలో 1,411 పులులు ఉండగా 2018 నాటికి వాటి సంఖ్య 2,967కు చేరింది. కేవలం పన్నెండేళ్లలో ఇంత వృద్ధి ఓ రికార్డుగా పర్యావరణవేత్తలు అభివర్ణిస్తున్నారు.ప్రపంచంలో మరే దేశంలోనూ ఈ స్థాయిలో పెరుగుదల లేదని చెబుతున్నారు.దేశంలోనే అతి పెద్దదైన నాగార్జునసాగం శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్టీఆర్) జోన్లోనే 63 పులులు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణలో పులి పాత్ర కీలకం. ప్రపంచవ్యాప్తంగా పెద్ద పులుల సంఖ్య తగ్గిపోతుండటంతో వాటిని సంరక్షించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. పులుల సంరక్షణపై అవగాహన పెంచడానికి ప్రతి ఏడాది జూలై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవంగా జరుపుకుంటారు.

# చలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద వంగపల్లి దీక్ష.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 29: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా రామాయంపేట మండలం అధ్యక్షుడు మద్దూరి రాజేందర్ ఆధ్వర్యంలో 6వ తేదీన చలో ఢిల్లీ కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాదిగ హాజరైనారు ఆయన మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ గురించి పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాలు మోసం చేస్తూనే ఉన్నాయి. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మాదిగలను మోసం చేసిన చరిత్ర బిజెపిది ఏబిసిడి వర్గీకరణ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు ఒప్పుకున్న అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపిన వర్గీకరణ అంశం పై మోసం చేస్తూనే ఉన్నారు. ఈ ఎన్నికల్లో భారత దేశ ప్రధాని మోడీ హైదరాబాద్ వచ్చి ఒక సభలో ఏబిసిడి వర్గీకరణ నేను దీనికి కట్టుబడి ఉన్నాను ఒక కమిటీ వేస్తాను అని మాదిగలను మోసం చేసి వెళ్లిపోయాడు. ఆ సమస్య అలానే ఉన్నది ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రామ మందిరం కావచ్చు ముస్లింలకు సంబంధించింది త్రిపుల్ తలాక్ కావచ్చు జమ్మూ కాశ్మీర్ విషయం కావచ్చు సున్నితంగా పరిష్కరించి నాడు కానీ ఎస్సీ వర్గీకరణ విషయంపై ఇంకా మోసం చేస్తూనే ఉన్నారు ఇప్పటికైనా మాదిగ మాదిగ ఉపకులాల మనోభావాలు దెబ్బ తినకుండా వారికి రావలసిన రిజర్వేషన్ల ఫలాలు అందాలంటే పార్లమెంట్లో చట్టబద్ధత చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్ జిల్లా డిమాండ్ చేశారు. వచ్చే ఆగస్టు 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీక్ష ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వేలాది మాదిగల



సమక్షంలో జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి మెదక్ జిల్లాలో ఉన్న మాదిగలు, ఉప కులాలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో నార్సింగి మండల అధ్యక్షుడు కాత్రియాలనాగరాజు, రామాయంపేట అధ్యక్షుడు మద్దూరి రాజేందర్ మాదిగ, చామంతి ప్రశాంత్, తుడుంబాబు, తుడుము సిద్ధ రాములు, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ నియోజకవర్గంలోని అధికారులు లంచం అడిగితే నా దగ్గరికి రండి: ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 29: జుక్కల్ నియోజకవర్గం లోని అధికారులు లంచాలు అడిగితే నా దగ్గరికి రమ్మని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సోమవారం నాడు వాట్సప్ గ్రూపులకు ఒక వీడియోను పంపించారు. ఆ వీడియోలు ఈ క్రింది విధంగా ఉంది. అధికారులపై కఠిన చర్యలు తీసు కుంటామని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు స్పష్టం చేశారు. జుక్కల్ నియోజక వర్గంలోని రెవెన్యూ డిపార్టుమెంట్లో కొంతమంది ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారులంచాలు తీసుకుంటున్న ప్రతి ఒక్కరి చిట్టా తన వద్ద ఉన్నదని, పనితీరు మార్చుకోవాలని హెచ్చరించార. రెండు లేదా మూడు గుంటల భూమికి రిజి స్ట్రేషన్ చేయడానికి రకరకాలు ఇబ్బందులు పెడుతూ రూ. 2000 నుండి 5000 రూపాయల వరకు డిమాండ్ చేయడం మంచిది కాదన్నారు. ఇలాంటివాటిని ఎట్టిపరిస్థి తుల్లో ఉపేక్షించేదిలేదని, ప్రజలకు సేవ చేయడం ప్రభుత్వ అధి కారుల బాధ్యత అని పేర్కొన్నారు. ఒక్కరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేద న్నారు. ఎవరైనా లంచం తీసుకుంటున్నట్లు తెలిస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అటువంటి అధికారులను వెంటనే సస్పెండ్ చేపిస్తామనిఅవినీతి అధికారుల భరితం పడతామని హెచ్చరించారు.

# సుందరగిరిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 29 రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో సుందరగిరి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధి దారులకు 30 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తులాయిల సుధాకర్, గందె రాజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల శివ, కక్కెర్ల వెంకటేశం, కక్కర్ల సంపత్, రామోజు రాజ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము సందీప్, యూత్ నాయకులు బట్టు శ్రీనివాసు, వంతడుపుల రాజు, రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసిన అధికారులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 29): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోగల శ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు ఎక్కువగా రావడంతో అధికారులు సోమవారం మూడు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు ప్రాజెక్టుకు ఇన్ఫ్లో నాలుగు 4.45 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా అవుట్ ఫ్లోల్ 1.40 లక్షల క్యూసెక్కుల నీరు దిగివకు వదులుతున్నారు. ఈ సందర్భంగా కృష్ణమ్మ పరవళ్ళు దొరుకుతూ నాగార్జున సాగర్ వైపు పరుగులు పెట్టింది.

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోండి

**– జిల్లా ఓపెన్ స్కూల్ కో–ఆర్డినేటర్ శివప్రసాద్.**

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 29): తెలంగాణా సార్వత్రిక విద్యాపీఠం ఓపెనస్కూల్స్ (టాస్) ద్వారా ఓపెన్ 10వ తరగతి, ఓపెన్ ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆగస్టు 8 నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నోటిఫికేషన ప్రకారం 10వ తరగతిలో చేరే విద్యార్థులు 14 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని, ఇంటర్మీడియట్లో చేరే విద్యార్థులు పదో తరగతి పాస్ అయి 15 సంవత్సరాలు నిండినవారై ఉండాలన్నారు. ఓపెన స్కూల్ టెన్త, ఇంటర్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఆగస్టు 8వ తేదీ నుంచి సెప్టెంబరు 10వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే రూ.200 అపరాధ రుసుంతో అక్టోబరు 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అడ్మీషన్ పొందాలనుకునే వారు ఏ తరగతిదైనా ఒరిజినల్ టీసీ, పుట్టిన తేది పత్రాలు రెండు జిరాక్స్ జతలతో పాటు కులధృవీకరణ, ఆధార్ కార్డు రెండు జతల జిరాక్స్లు, రెండు ఫోటోలు తీసుకుని జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో అడ్మీషన్ పొందాలని కోరారు. ఓపెన్ ఇంటర్ లో చేరే వారు ఎస్ఎస్సీ మెమో, కుల ధృవీకరణ, ఆధార్ రెండు జతల జిరాక్స్ల తోపాటు రెండు ఫోటోలు ఇవ్వాలని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు చేసుకునే వారు మరిన్ని వివరాల కోసం ఆయా పాఠశాలల ఓపెన స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్లను, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.



**అడ్మీషన్ ఫీజు వివరాలు**

పదవ తరగతి – ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలు, మరియు అన్ని వర్గాల స్త్రీలు,

5) 150/– రిజిస్ట్రేషన్ ఫీజు
6) 1000/– అడ్మిషన్ ఫీజు
7) 200/– ప్రతి అదనపు సబ్జెక్
8) 250/– ప్రతి సబ్జెక్టు మార్పుకు

జనరల్ కేటగిరి పురుషులు,

5) 150/– రిజిస్ట్రేషన్ ఫీజు
6) 1400/– అడ్మిషన్ ఫీజు
7) 200/– ప్రతి అదనపు సబ్జెక్
8) 250/– ప్రతి సబ్జెక్టు మార్పుకు

( ఎస్ ఎస్ సి అపరాధ రుసుము రు. 100/–) ఇంటర్:– ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలు, మరియు అన్ని వర్గాల స్త్రీలు.

1. 300/– రిజిస్ట్రేషన్ ఫీజు
2. 1200/– అడ్మిషన్ ఫీజు
3. 300/– ప్రతి అదనపు సబ్జెక్
4. 300/– ప్రతి సబ్జెక్టు మార్పుకు

జనరల్ కేటగిరి పురుషులు:

1. 300/– రిజిస్ట్రేషన్ ఫీజు
2. 1500/– అడ్మిషన్ ఫీజు
3. 300/– ప్రతి అదనపు సబ్జెక్
4. 300/– ప్రతి సబ్జెక్టు మార్పుకు

( ఇంటర్ అపరాధ రుసుము రు. 200/– ) ఉంటుందన్నారు.

# మాలలపై దాడిని ఖండిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య



తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా, షాద్నగర్ నియోజకవర్గం, ఫరూక్నగర్ మండలం కమ్మదనం గ్రామము లో(జులై29) చించేటి శివకుమార్ పై దాడి చేసి గాయపరిచిన సంఘటన విషయమై మాల మాహనాడు జాతీయ అధ్యక్షుడు మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య ఆ విలేజ్లో పర్యటించి బాధితులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు అదేవిధంగా షాద్నగర్ పోలీస్ స్టేషన్ లో పోలీసు అధికారులు కలిసి గాయపరిచిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం తోపాటు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది దళితుడు మాల కులానికి చెందిన శివ పై బీసీ వర్గాలు దాడి చేసి కులం పేరుతో దూషించి బోనాల పండుగ సందర్భంగా దళితులు పాల్గొనడం ఓర్వలేక కులవృక్ష చూపి తక్కువ కులం వాడని దాడి చేయడం జరిగింది కట్టెల తోటి నెత్తి పగలగొట్టి శరీరంపై గాయపరచడం వలన ఆరేడు కుట్లు పడ్డాయి ఈ సంఘటనని చెన్నయ్య తీవ్రంగా ఖండించారు రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్నాయని ఈ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తెలుసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల ప్రజాసంఘాలు జేఏసీ వర్కింగ్ చైర్మన్ గోపోజు రమేష్, మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ మాల ,షాద్నగర్ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్,షాద్ నగర్ మాల మహానాడు ఉపాధ్యక్షుడు సుంకం నరసింహ,విద్యార్థి విభాగం అధ్యక్షుడు మల్లేష్,ఫరూక్నగర్ మాల మహానాడు మండల అధ్యక్షుడు శేఖర్,మరియు మాల మహానాడు నాయకులు శివ, రాఘవేంద్ర, రాజు, శ్రీకాంత్, అనిల్, శరత్, అంజి, చిన్నయ్య, శ్రీకాంత్, రాజేష్, శేఖర్, అంజి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# సమాజ హితం వరకట్న నిషేధం...!



భారత దేశంలో వివాహ వ్యవస్థ లో వివిధ రకాల చట్టాలు తేవడం జరిగింది, భిన్నత్వం లో ఏకత్వం లా ఉన్న మన దేశం ఒక్కో మతం ఒక విధంగా వాళ్ళ ఆచార సంప్రదాయాలు, పద్ధతులు పాటిస్తూ పెళ్ళిళ్ళు చేసుకుంటారు, అదే విధంగా వరకట్నం కూడా ఒక్కో విధంగా ఉంటుంది, భారతదేశంలో ఉన్న సామాజిక సమస్యలలో ఉన్న అతి పెద్ద సమస్య ఏమిటి అంటే వరకట్నం సమస్య, ఇది నేటికీ చాపకింద నీరులా పాకుతూ పోతుంది అని చెప్పాలి, ఆధునిక యుగం లో జీవిస్తున్న కూడా నేటికీ దీనికి అడ్డు కట్ట వేయలేక పోతున్నాం, గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు ఇది విస్తరించి ఉన్నది. దీనికి ఆపడానికి అరవై ఏళ్ళ క్రితం చట్టం తీసుకురావడం జరిగింది.వరకట్న నిషేధ చట్టం 1961: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన అతి కొద్ది కాలానికే వరకట్న నిషేధ చట్టం తీసుకురావడం జరిగింది, అంటే నేటికీ అరవై ఏళ్ళ కిందట అన్నమాట, అయితే వరకట్నం ఏమిటి అంటే అమ్మాయి తరపున తల్లి తండ్రులు డబ్బుని కానీ, వస్తువులు కానీ, భూమి, నగలు, తదితర ఏదైనా విలువైన వస్తువులు తో పాటు అమ్మాయిని అబ్బాయికి ఇచ్చి పెళ్లి చేయడం, అబ్బాయికి ఇవన్నీ ఇస్తే వరకట్నం గా చెప్పవచ్చు ఈ చట్టం ముఖ్యంగా వరకట్నం తీసుకోవడం, ఇవ్వడం, నేరంగా పరిగణించింది, అయిన నేడు ఇంకా ప్రక్రియా కొనసాగుతుంది. సమాజం లో గొప్ప భావించడం: ముఖ్యంగా సమాజం ఎలా తయారు అయ్యింది, అంటే ఎంత కట్నం ఇస్తే అంత గొప్ప అనే పరిస్థితి ఏర్పడింది, ఆడపిల్ల తల్లితండ్రులకు ఇదొక శాపంగా మారింది, లక్షలు పోసి పెళ్ళిళ్ళు చేస్తూ డబ్బులు ఇచ్చిన కూడా కొన్ని పెళ్ళిళ్ళు నిలబడటం లేదు, ఈ మధ్య కాలంలో గ్రామీణ ప్రాంతాలలో కుడా బాగా పెరిగింది, చదువుకున్న అబ్బాయిలకు స్థోమత ఉండి, ఏదో చిన్న ఉద్యోగం చేస్తూ పోషించే స్థోమత ఉన్న కూడా పిల్లలు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది, అధిక భూములు, ఆస్తుల లెక్కలు, ప్రభుత్వ కొలువు చూడటం మనం చూస్తున్నాం, సమాజం వరకట్నం గొప్పగా భావించడం కూడా పెద్ద సమస్యే అని చెప్పాలి. పెరుగుతున్న కేసులు: అధిక కట్నం ఇచ్చి పెళ్ళీలు చేసిన కూడా నేటికీ అధికంగా వరకట్నం కేసులు పెరుగుతున్నాయి, ఇంట్లో భర్త నుండి వాళ్ళ బంధువుల నుండి అధిక కట్న తీసుకురావాలి అని వేధింపులు వల్ల ఎంతో మంది సతమతం అవుతున్న మహిళల లు ఉన్నారు, అటు తల్లితండ్రులకు చెప్పలేక ఇటు ఇబ్బంది పడలేక చనిపోయే వాళ్ళు ఉన్నారు, మనం చూడవచ్చు దేశంలో అత్యదికంగా వరకట్న మరణాలు వివిధ ప్రాంతాల వారీగా చూస్తే అందులో ఎక్కువగా ఉత్తరప్రదేశ్,ముందు వరస లో ఉంది, తరువాత బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, వెస్ట్ బెంగాల్, ఒడిశా, హర్యానా, జార?ండ్, తెలంగాణ లు ఉన్నాయి, కాబట్టి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకోవాలి. కట్నం తీసుకొని వేధింపులకు గురి చేస్తే కఠిన కారాగార శిక్షలు విధించాలి, రోజూ రోజూ ఆధునిక సమాజంలో బ్రతుకుతున్న మనము దీనిని ఒక సమాజం లో చిడాగ భావించి, వరకట్నం ఇవ్వడం నేరంగా భావించాలి అని, దానిని ప్రతి ఒక్కరూ నిషేధించాలి అని కోరుకుందాం.. జై హింద్

# పోచమ్మ తల్లీ విగ్రహ ర్యాలీగ్రామదేవతల అనుగ్రహం తోనే ఆరోగ్యం మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 30: దోమ... గ్రామ దేవతల అనుగ్రహం తోనే ప్రజలు ఆరోగ్యంగా సుఖ సంతోషాల తో ఉంటున్నారని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్యలు అన్నారు దోమ మండలం లింగన్ పల్లి గ్రామంలో బుదవారం జరగనున్న పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సోమవారం పోచమ్మ విగ్రహాన్ని దోమ మండల కేంద్రము లో పూజలు నిర్వహించి ర్యాలీ తో విగ్రహాన్ని తరలించే కార్యక్రమం లో వారు నిర్వాహకులతో కలిసి పాల్గొన్నారు పోచమ్మ గుడి నూతనంగా నిర్మించినందున రెండు రోజుల పాటు పోచమ్మ తల్లి కి జలాబిషకం దాన్యబిషకం నిర్వహించి మూడో రోజు బుధవారం ఉదయం పూటనే పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉంటుంది అని పండితులు శేషాద్రి రావు మరియు లింగన్ పల్లి గ్రామ పెద్దలు నిర్వాహకులు తెలిపారు అమ్మ వారిని దోమ నుండి లింగన్ పల్లి వరకు జరిగిన ర్యాలీలో బోయిని బుచ్చయ్య ఏరోల్ల గోపాల్ కొండని నర్సింలు మోగులయ్య నారాయణ బల్ల బుచయ నాగని హన్మయ్య మైస వెంకటయ్య రాములు పోలీస్ కానిస్టేబుల్ పిట్ల నర్సింలు నాగని పెంటయ్య నరేష్ యువకులు ప్రజలు పాల్గొన్నారు...

# చలో ఢిల్లీ విజయవంతం చేయండి



తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి జులై 29 యస్.సి.వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 8,9 తేదీలలో చలో డిల్లి జయప్రదం చేయండి మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మైస ఉపేందర్ మాదిగ వరంగల్ లో విలేకర్ల సమావేశంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస.ఉపేందర్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావశాల్లోనే యస్.సి.వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు యస్.సి.వర్గీకరణలో 12% వాట కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేసినారు. మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా డా.పిడమర్తి.రవి నాయకత్వంలో ఆగస్టు 8,9 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమానికి రాష్ట్ర మాదిగ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా బాధ్యులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలుగొని యస్.సి. వర్గీకరణ సాధనకు,తెలంగాణ రాష్ట్ర మాదిగల వాట 12% రిజర్వేషన్ సాధనకు పూర్తి మద్దతుగా నిలవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర బి.జే.పి.ఎం.పి.లు యస్.సి. వర్గీకరణ కోసం కృషి చేయాలని, బి.జే.పి. పార్టీ మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేసినారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా

హుస్నాబాద్, జులై 29 (తెలంగాణ కెరటం ప్రతినిధి) వినియోగదారుల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బల్ల అరుణ్ కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్సీఆర్సీ ఫౌండర్ జాతీయ చైర్మన్ డా. ఎంవిఎల్ నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ లు బల్ల అరుణ్ కుమార్ ను రాష్ట్ర కార్యదర్శిగా ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన జాతీయ, రాష్ట్ర చైర్మన్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ, నాణ్యత లేని, కల్తీ వస్తువులను దర్జాగా విక్రయిస్తున్న. వారిని నిలదీసే హక్కు ప్రతి ఒక్క వినియోగదారునికి ఉందని, వినియోగదారులకు వారి హక్కుల పై అవగాహన కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# కోరుట్ల బస్ డిపోలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ డే

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,29 :కోరుట్ల బస్ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు సోమవారం డిపో మేనేజర్ సూచనల మేరకు ట్రాఫిక్ సూపర్డెంట్ వర్జిలాల్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ డే ను నిర్వహించారు. కార్యక్రమానికి డ్రైవర్లు వారి ఫ్యామిలీలతో కలిసి కౌన్సిలింగ్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సూపర్డెంట్ వర్జిలాల్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకై డ్రైవర్ల ఫ్యామిలీకి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ లు, ఆఫీస్ సూపర్ వైజర్ లు, ట్రాఫిక్ సూపర్వైజర్లు, మెకానిక్ సూపర్వైజర్లు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్ పాల్గొన్నారు.



# మర్కుక్ లో బీజేపీ బలోపేతానికి కృషి

- మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి
- బీజేపీ పార్టీ మర్కుక్ మండల కార్యవర్గ సమావేశం



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 29: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల బీజేపీ పార్టీ కార్యవర్గ సమావేశం సోమవారం మర్కుక్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సింగం సత్తయ్య,కానుకంటి శ్రీనివాస్,సాయిరెడ్డి రాంరెడ్డి లు మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి, చేయాలని, నిరుపేదలకు అండగా బీజేపీ నిలుస్తుందని, కేంద్రంలో బీజేపీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తరవాత నరేంద్ర మోడీ సారథ్యంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని,రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు మర్చిపోయిందని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ జయకేతనం ఎగురవేయడం ఖాయమన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుడిక్యాల రాములు,రమేష్ గుప్త, రాజేందర్ సింగ్,తాడూరి మహేష్ గౌడ్,తిరుపతి రెడ్డి,పాండు సింగ్,మధు,మోర్సు కిషోర్ రెడ్డి, నర్సింలు,గందమల చంద్రం, కొండ బాలకృష్ణ,బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపూర్ గురుకులం వద్ద ఏబీవీపీ నాయకుల ధర్నా

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,29 : మెట్పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల వద్ద సోమవారం ఏబీవీపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మాధవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటే హాస్టల్స్, గురుకుల విద్యార్థులు పిట్టల్లా రాలిపోవడమేనా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంత మంది విద్యార్థులు మరణించినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల కుటుంబంలో ఇలాంటి ఘటనలు జరిగితే తల్లితండ్రుల బాధ తెలుస్తుందని అన్నారు. పాము కుట్టిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని, హై కోర్టు సిట్టింగ్ జడ్జితో హాస్టల్స్, గురుకుల సమస్యలపైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మెట్పల్లి మండలం పెద్దాపూర్ మండల కేంద్రములో గురుకుల హాస్టల్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్న గన ఆదిత్య అనుమాస్పద స్థితిలో మరణించాడని, అదే రూమ్ ఉంటున్న హర్ష వర్ధన్ గణేష్ లకు పాము కుట్టడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ చేపట్టి మరణించిన విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాము కుట్టిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గురుకులాలు, హాస్టల్స్ రాష్ట్రములో జైలు కన్నా హీనంగా తయారయ్యాయని, కనీస మౌలిక వసతులు కూడా లేని దుస్థితి దాపురించిందని అన్నారు. శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్స్ ఎప్పుడు కూలుతాయో తెలియని విధంగా తయారయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులలు, హాస్టల్స్ లలో విద్యార్థులకు రక్షణ కరువు అయిందని అన్నారు. జైలు భోజనం కన్నా ఘోరంగా హాస్టల్స్ విద్యార్థులు తినే ఆహారం పురుగుల మెరిగేల అన్నం తింటున్నారని ఆన్నారు. ఇదే గురుకులలో విద్యార్థులు ఒకే గదిలో చదువుకుని అదే గదిలో పడుకునే దుస్థితి ఉందని పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్నటువంటి ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకుల రెసిడెన్సీ హాస్టల్లో కు నూతన భవనాలు నిర్మించాలని కోరారు. నాణ్యమైన స్విపర్స్ లేక విద్యార్థులు స్విపర్స్ గా పని చేస్తున్నారని, మరుగుదొడ్లు శుభ్రంగా లేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ప్రతి రోజు ఏదో ఒక జిల్లాలో ఆహారం బాగా లేక విద్యార్థులు



రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని అంటే సమస్య ఎంత తీవ్రతరంగా ఉందో అర్థం అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ రాపాక సాయికుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మాడవేణి సునీల్, మారుతీ, మహాదేవ్, జస్వంత్, అక్షయ్, పవన్, అభి, మణిదీప్, విగ్నేష్, కిరణ్, నితీష్, రాకేష్, మనిష్, నిఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# భాషా పండితుల పిఈటి పోస్టుల అప్గ్రేడేషన్లో సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపిన పి ఆర్ టి యు నేతలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 29): రాష్ట్రం లో భాషాపండితుల, పి యి టి పోస్టుల అప్గ్రేడేషన్ లో పూర్తి సహకారం అందించి రాష్ట్రప్రభుత్వము తరఫున పండితుల కలలను సాకారం చేసినందుకు ఢిల్లీ లో పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని రాష్ట్ర అధ్యక్షులు సి. జగదీశ్ మరియు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బి ఈ విజయ్, కుమార్, మర్యాద పూర్వకంగా కలిసి వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.వారిని సి.ఎం కి పండితుల పక్షాన కృతజ్ఞతలు అందజేయాల్సిందిగా కోరగా వారు స్పందిస్తూ పండితులే నేరుగా తెలుపుకోడానికి అవకాశం కల్పిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 29): అంతర్జాతీయ పులుల దినోత్సవంలో భాగంగా సోమవారం అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం ఈఈసీ మన్ననూర్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద దాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈవెంట్కు హాజరైన సంస్థలు హైటికోస్, ఐసిఐసిఐ ఫౌండేషన్, అపోలో టోటల్ హెల్త్, నిర్మాణ్ ఆర్గనైజేషన్, రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, ది ప్రోస్పెరిటీ హెూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ది స్విచెకో సస్టైనబిలిటీ, ఎలిమా, యునైటెడ్ వే, భూమిక ఉమెన్స్ కలెక్టివ్. డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, సి ఎస్ ఆర్ నాగర్కర్నూల్ ప్రయత్నాలను కొనియాడారు మరియు కెమెరా ట్రాప్లు, ఫ్రంట్లైన్ సిబ్బందికి ప్రాథమిక సౌకర్యాల ఏర్పాటు, గ్రామాల తరలింపు మరియు అనేక ఇతర ముఖ్యమైన అంశాలతో సహా పులుల రక్షణ మరియు సంరక్షణలో వారి భాగస్వామ్యం కోసం మరింత అవకాశాలను ప్రదర్శించారు. .

దీంతో పాటు మన్ననూర్లోని బాలుర ఆశ్రమ హాస్టల్లో పాఠశాల విద్యార్థులతో కలిసి ఫ్రంట్లైన్ సిబ్బంది టైగర్ ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పులుల ప్రాముఖ్యతను, పులులకు రాయబారులుగా ఎలా ఉండవచ్చో నాని వారికి వివరించారు.

లోని పాఠశాల విద్యార్థులకు ట్రెక్కింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతాప్ రుద్ర కోట వద్దకు తీసుకెళ్లి అక్కడ వృక్ష, జంతుజాలం గురించి వివరించారు.స్థానిక చెంచులు అయిన నేచర్ గైడ్స్ వారికి పక్షుల వీక్షణ సెషన్ నిర్వహించారు.హైదరాబాద్లోని నసీర్ బాయ్స్కు చెందిన పాఠశాల విద్యార్థులు, ఈఈసీ మన్ననూర్ను సందర్శించి అమ్రాబాద్ టైగర్ రిజర్వ్లోని జంగిల్స్పై వీడియోలను ప్రదర్శించారు.అనంతరం పులుల ప్రాముఖ్యత మరియు ప్రకృతి పరిరక్షణలో వాటి పాత్ర గురించి పాఠశాల విద్యార్థులతో డీఎఫ్ఓ నాగర్కర్నూల్ రోహిత్ గోపిడి ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సుశాంత్ బోబడే, ఐఎఫ్ఎస్ ట్రైనీ, అమ్రాబాద్ డివిజన్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బిజెపి పార్టి లో చేరినా బిఆర్ఎస్ నాయకులు సిగిరి ఆనంద్

తెలంగాణ కెరటం జులై 28 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది: ప్రదాని నరేంద్ర మ్జెది దేశంలో చేస్తున్న అబివృద్ధి సంక్షేమంకు ఆకర్షితులై కేంద్ర హెూంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్ సమక్షంలో( కరీంనగర్ క్యాంప్ కార్యలయంలో) దర్మపురి నియ్జెజక వర్గ బిజెపి పార్టి కన్వీనర్ కొమ్ము రాంబాబు అద్వర్యంలో బిజెపి పార్టిలో చేరినా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చెర్లపల్లి గ్రామంకు చెందినా బిఆర్ఎస్ నాయకుడు మాజీ జిల్లా కార్మిక ఉపాది విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు సిగిరి ఆనంద్ ఆయనతోపాటు బిఆర్ఎస్ నాయకులు జుంజుపెల్లి అంజయ్య సామాజిక సేవా కార్యకర్త జెల్ల శ్రీనువాస్ లు బిజెపి పార్టిలో చేరాగా వారిని పార్టిలోకి సాదరంగా ఆహ్వానించినా కేంద్ర హెూంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా సిగిరి ఆనంద్ మాట్లాడుతు కేంద్రప్రభుత్వం ప్రదాని నరేంద్రమ్జెది అద్వర్యంలోని కేంద్రప్రభుత్వం దేశంలో చేస్తున్న అబివృద్ధి సంక్షేమం తోపాటు కేంద్ర



హెూంశాఖా సహాయ మంత్రిగా బండి సంజయ్ చేస్తున్నా అబివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులమై బిజెపి పార్టిలో చేరామని దర్మపురి నియ్జెజక వర్గంలో బిజెపి పార్టి అబివృద్ధికి తనవంతు కృషిచేస్తనని పేర్కోన్నారు ఈ కార్యక్రమంలో ఎండపెల్లి మండల బిజెపి పార్టి అద్యక్షులు రావు హన్మంతరావు సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ పిల్లి శ్రీనువాస్ ముల్కాల్ల రవి కిరణ్ తదితరులు పాల్గోన్నారు

# బోనాల జాతర వేడుకల్లో పాల్గొన్న డా. పాట్లొల్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్



తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 28 సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలోని దోసపల్లి గ్రామం లో నిర్వహించిన గ్రామ దేవతల బోనాల జాతర లో పాల్గొన్నా డా.పట్లొల్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ అనంతరం ఎంఎల్ఏ ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొన్నారు మరియు ఎంఎల్ఏ గారి తో పాటు దిగంబర రెడ్డి, బ్రహ్మానంద్ రెడ్డి, గుండు పాటిల్.రాజు, మాజీ సర్పంచ్ లు,అశోక్ రెడ్డి,దత్తు బిరదర్, నర్సింలు, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి,మతిన్,మరియు గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు

# వన మహెూత్సవంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది




తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జులై 29 మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలం, వెల్మకన్న గ్రామంలో వన మహెూత్సవంలో బాగంగా అమ్మక్క చెరువు కట్ట వద్ద ఈత మొక్కలు నాటడం జరిగింది.ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, ఎక్స్ ఎస్ ఐ లు రాఘవేందర్ రావ్, అజీజ్ అహ్మద్, హెడ్ కానిస్టేబుల్ తిరుమలయ్య, ప్రణయ్ కుమార్, సాయి కిరణ్, అన్నపూర్ణ లు పాల్గొన్నారు.మాజీ వార్డ్ మెంబర్ మలిపెద్ది రమణ, గౌడ సంఘం సభ్యులు కలాలి గంగాగౌడ్, యాదుల్ గౌడ్, సాయి గౌడ్ లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమన అబినంధన సభ కార్యక్రామాంలో పాల్గొన్నడా.పట్లోల్ల. సంజీవ రెడ్డి శాసనసభ్యులు

తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 28 సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం లోని డోవూర్ గ్రామం లో గల ప్రాథమిక పాఠశాల ప్రధానోపధ్యాయులు శ్రీమతి శ్రీ వద్య లక్ష్మి – మణిక్ జాదవ్ గారి ఉద్యోగ విరమణ అభినందన సభ వేడుకల్లో పాల్గొన్న డా. పట్లొల్ల. సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ అనంతరం వారు శ్రీమతి శ్రీ వద్య లక్ష్మి – మణిక్ జాదవ్ గారి ని శాలువాతో అభినదనం తెలియజేయడం జరిగింది మరియు ఈ కార్యక్రమం లో ఎంఎల్ఏ గారితో పాటు కుర రగోత్తం రెడ్డి ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు మరియు గుండు లక్ష్మణ్ జిల్లా అధ్యక్షులు, మన్మథ కిషోర్,నర్సింలు,ప్రసన్న కుమార్,మధుసూదన్ రెడ్డి, మహేష్ కుమార్, మెగ్య నాయక్, ఉపాధ్యాయులు మరియు సహచర ఉపాధ్యాయులు ,మరియు గుండు



పాటిల్, దిగంబర రెడ్డి,రమేష్ చౌహాన్, నారాయణ జాదవ్ తదితరులు పాల్గొన్నారు

# గుండెపోటుతో రికార్డ్ అసిస్టెంట్ మృతి.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 29: మెదక్ జిల్లా చేగుంట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన రెవెన్యూ కార్యాలయ రికార్డర్ అసిస్టెంట్ చెంది సురేష్ (28) గుండెపోటుతో ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. వీఆర్వోగా పనిచేస్తున్న సురేష్ ఏడాది క్రితం రికార్డ్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది మనోహరాబాద్ రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం గుండెపోటు రాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఏడాది క్రితమే సారికతో వివాహం జరిగింది.



# బోనాల జాతర వేడుకల్లో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ఖేడ్



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 28 సంగారెడ్డి నారాయణఖేడ్ లోని మహంకాళి నగర్ పోచమ్మ ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా బోనాలు నిర్వహించి సందర్భంగా పాల్గొనీ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్,వరి పాటు అశోక్ గౌడ్ .

మోహన్ గౌడ్,కళ్యాణి అశోక్ వెంకటేశం, సాయి సంగమేశ్వర్,ఆలయ పూజారి గురురాజ్ శర్మ మరియు కాలనీవాసులు మరియు భక్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు

# పిట్లం మండల వైస్ ఎంపీపీ నరస గౌడ్ ను పరామర్శించిన పి ఆర్ టి యు జిల్లా శాఖ కార్యదర్శి

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 29 కామారెడ్డి జిల్లా పిట్ల%శీ% మండల మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్ ను జిల్లా పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి కుషాల్సోమ వారం నాడు. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. వైస్ ఎంపీపీ నరస గౌడ్ కూతురు హన్సిక ప్రియా ఈ వారంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి కుశాల్ వైస్ ఎంపీపీ నీ పరామర్శించారు హన్సిక ప్రియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువు తుండేది. హన్సిక ప్రియా పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులతో కలిసి మెలిసి ఉండేది. హన్సిక ప్రియా మృతి చెందడంతో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు పిట్లం మండల శాఖ అధ్యక్షులు సి. నారాయణ, ప్రధాన కార్యదర్శి పి బన్సీలాల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి ..నార్యా , రాష్ట్ర ఉపాధ్యక్షులు



మాణిక్యరావు, కిష్టయ్య ,రవీందర్ జెట్టి, జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, డి ఓ ఎస్ నగేష్, ఉపాధ్యాయులు హట్టిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వడియారంలో యువతి మిస్సింగ్.

- పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేస్ నమోదు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 29: మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన ఓ యువతి అదృష్టమైన ఘటన చేగుంట పరిధిలో చోటుచేసుకుంది. వడియారం గ్రామానికి చెందిన పోతుల మా శ్రీత రెడ్డి (23) సర్టిఫికెట్స్ తీసుకొని వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికిన ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో తండ్రి శ్రీనివాస్ రెడ్డి పోలీసులను ఆశ్రయించారు. మిస్సింగ్ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట పోలీసులు తెలిపారు.



# ఆర్థిక సహాయం అందజేసిన జై హనుమాన్ దీక్ష సేవా సమితి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,29 : కోరుట్ల పట్టణానికి చెందిన నిరుపేద యువకుడు ఇందూరి నర్సింహచారి ఇటీవల మృతి చెందగా, మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న జై హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు జై హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యుడు కావడంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో తోటి సభ్యులందరూ పోగు చేసిన 40 వేల రూపాయల డబ్బులతో పాటు జై హనుమాన్ దీక్ష సేవా సమితి నుండి 10 వేల రూపాయలను కలిపి మొత్తం 50 వేల రూపాయలను బాధితుడి చెల్లెలు పేరు మీద బ్యాంకులో డిపాజిట్ చేసి బాండ్ తో పాటు, బియ్యం, పప్పులను అందజేసి ఆర్థికంగా అండగా నిలిచారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి అండగా ఉంటామని జై హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ దీక్ష సేవ సమితి సభ్యులు గజం శంకర్, జంగం అనీల్, బాలె మహేష్, మూడపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోచి సంఘం ఆధ్వర్యంలో బద్ది పొచ్చమ్మకు బోనాలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,29 : వేములవాడలో ప్రసిద్ధి గాంచిన బద్దీ పోచమ్మ ఆలయంలో ఆదివారం మోచి సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి అషాడ బోనాలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అధ్యక్షులు ఓటరికారి దేవయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం.లాగే ఈసారి కూడా ఆంగరంగా వైభవంగా ప్రతి ఇంటి నుండి బోనం తీసి డప్పు చప్పుల తో మధ్య మేళా తాళాలతో ఊరేగింపుగా అమ్మ వారి బెల్లం, నైవేద్యంతో కూడిన బోనాన్ని సమర్పించారు, అమ్మ వారి దయ మా పై ఎప్పుడు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, కార్యదర్శి కార్యవర్గ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

**– ఉద్యమకారుల ఫోరమ్ నాయకుడు జాహురోద్దీన్**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 29: అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల నాయకుడు ఎండి. జాహురోద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యమకారులకు 250 చదరపు గజాలు, ఇంటి నిర్మాణం కోసం రూ.10లక్షలు వచ్చే డిసెంబర్ 9 నాటికి పూర్తిస్థాయిలో అమలు చేస్తారనే ఆశాభవం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని జాహురోద్దీన్ కోరారు.

# దుబ్బాక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేసులో రమేష్ గౌడ్

**-22 ఏళ్లు గా కాంగ్రెస్ పార్టీ కి సేవలు**
**-ఉప ఎన్నికల్లో అమ్ముడుపోని నిక్కసైన కార్యకర్త**
**-కాంగ్రెస్ పార్టీ కి సైనికుడిలా పనిచేస్తున్న**
**-దుబ్బాక మార్కెట్ చైర్మన్ పదవి ని బీసీ బిడ్డగా నాకే అవకాశం కల్పించాలి**
**-దుబ్బాక మున్సిపల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్**



దుబ్బాక:జూలై 29,(తెలంగాణ కెరటం) దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తనకు అవకాశం ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాన్ రెడ్డి కి దరఖాస్తు చేసుకున్నట్లు దుబ్బాక మున్సిపల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్ తెలిపారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ని ధర్మాజీపేట కు చెందిన కర్ణంపల్లి రమేష్ గౌడ్ 2002 నుండి 22 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీ తోనే ఉంటూ చురుకైన కార్యకర్తగా, నాయకుడిగా రమేష్ గౌడ్ ఎదుగుతు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా , వివిధ హోదలలో పని చేశారు. హస్తం పార్టీ బలోపేతమే లక్ష్యంగా పదవులతో నిమిత్తం లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కర్ణంపల్లి రమేష్ గౌడ్ పని చేస్తున్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. పిసీసీ, డిసిసి ఆదేశాల మేరకు ఏ కార్యక్రమాలకు పిలుపు వచ్చిన వాటిని తూచ తప్పకుండా మున్సిపాలిటీ పరిధిలో రమేష్ గౌడ్ నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీకి అధికారం లేకపోయినా పార్టీనే అంటిపెట్టుకుని అంకితభావంతో రమేష్ గౌడ్ పనిచేశారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల్లో మనోధైర్యం నింపి.పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా రమేష్ గౌడ్ తన వంతు కృషి చేశారన్నారు.దుబ్బాక మార్కెట్ చైర్మన్ పదవి అన్ని అర్హతలున్న తనకు ఇవ్వాలని జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి దరఖాస్తు చేసుకున్నానని రమేష్ గౌడ్ తెలిపారు.

# నిర్మల్ జిల్లా గిరిజన బిడ్డ ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం

**- స్పూర్తి ఫౌండేషన్- గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ నిర్మల్ జిల్లా**





:మండలం లోని ఝరి బి తండాకు చెందిన జాదవ్ ధనరాజ్ ఇటీవల నిర్వహించిన NIT పరీక్షలో స్టేట్ 2218 సాధించి పాట్నాలో సీట్ వచ్చింది కానీ ఆర్థిక పరిస్థితుల వల్ల ముందు చదువులకు కోసం దాతల కోసం వెతుకుతుండగా మీడియా మరియు వారి మిత్రుల సహకారంతో గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కడారి నరేష్ గారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ గారు వెంటనే స్పందించి వారి ఉన్నత చదువులకు ఒక ల్యాప్ ట్యాప్ మేరు మొబైల్ ఫోన్ హైదరాబాద్ లోని స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయం లో అందించడం జరిగింది . భవిష్యత్తులో జాదవ్ ధనరాజ్ ఉన్నత చదువులకు సహాయం చేస్తామని మాట ఇవ్వడం జరిగింది

## ఖరీఫ్ సీజన్ కు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

**ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్.**





ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని నాలుగు సొసైటీ గోదాములలో ఖరీఫ్ సీజన్కు సరిపడా ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ మండల రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పాకాల ఆయకట్టు రైతులకు సరిపడ ఎరువులను అందుబాటులో ఉన్నాయని మండల కేంద్రంతో పాటు ధర్మరావుపేట, బుధరావుపేట, అశోక్ నగర్ గ్రామాల్లోని ఆయా గోదాములలో రైతులకు సరిపడా యూరియా, డిఏపి తదితర ఎరువులు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు ఆయా గోదాముల వద్దకు వెళ్లి తీసుక వెళ్లాలని మండల రైతులకు ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ తెలిపారు.

# రాజేంద్రనగర్ వడ్డెర సంఘం ఆధ్వర్యం లో ఘనంగా బోనాలు



రాజేంద్రనగర్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు మహిళలు తల మీద బోనం ఎత్తి తొట్టెల ఊరేగింపుతో భాజా భజంత్రీల మధ్య అమ్మవారికి బోనాలు సమర్పించారు.పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# లక్ష రూపాయల వరకు రుణాలు మాఫీ అయిన రైతులు వీరె.

**మూడు బ్యాంకుల్లో 1217 రైతులకు రుణాలు మాఫీ.**



ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయల వరకు మూడు బ్యాంకులలోని రుణాలు మాఫీ అయిన రైతులు 1217 మంది రైతులకు మాఫీ వర్తించినట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్లు నరేష్ కుమార్, తిరుపతయ్య, సొసైటీ సీఈవో ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మేనేజర్లు సీఈవో మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులోని లక్ష రూపాయల వరకు రుణాలు 500 మంది రైతులు రుణాలు తీసుకుంటే 317 మంది రైతులకు ప్రభుత్వం నుంచి రుణాలు మాఫీ వర్తించిందని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. అలాగే బుధరావుపేట శాఖ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పరిధిలోని లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకున్న రైతులు 1800 మంది రైతులు రుణాలు తీసుకుంటే 717 మంది రైతులకు రుణాలు మాఫీ వర్తించిందని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకున్న రైతులు 461 మంది రైతులు రుణాలు తీసుకుంటే 183 మంది రైతులకు రుణాలు మాఫీ అయినట్లు సీఈవో తెలిపారు. మాఫీ వర్తించిన రైతులు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మిగిలిన రైతులకు కూడా ప్రభుత్వ నియమ నిబంధన మేరకు త్వరలోనే మాఫీ వర్తిస్తుందని రైతులకు మేనేజర్లు సీఈవో తెలిపారు.

# దుబ్బాక లో డాక్టర్"బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ కు బోనాలు



దుబ్బాక:జూలై29,(తెలంగాణ కెరటం) ఆషాడ మాసం చివరి ఆదివారం పురస్కరించుకొని దుబ్బాకపట్టణంలో డాక్టర్"బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున పోచమ్మ దేవాలయంలో బోనాలను ఘనంగా నిర్వహించారు. కాలనీకి చెందిన మహిళలు బోనాలను డప్పు చప్పులతో శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్"బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు చెక్కపల్లి రాజమల్లు మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురవక రైతాంగం తీవ్ర నిరాశలో మునిగిపోయిందని పోచమ్మ తల్లి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లితో కోరుకునామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్"బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఉపాధ్యక్షులు దొమ్మాట జోగయ్య, కోశాధికారి యాదగిరి, మహిళలు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మోటర్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తినీ ఢీ కొట్టిన బస్సు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రతినిధి జులై 29: కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం తుజాలపూర్ గ్రామానికి చెందిన గరిగంటి లక్ష్మయ్య తండ్రి మల్లయ్య, వయసు 56, కులం:ముదిరాజ్, వృత్తి వ్యవసాయము, తుజాలపూర్ గ్రామానికిచెందినవాడు.తుజాలపూర్ -ఆకారం మధ్య సబ్ స్టేషన్ దగ్గర బస్సు ఢీకొనడంతో ఆ వ్యక్తిని హుటా హుటీన కామరెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తరలించడంతో మార్గమధ్యమంలో చనిపోవడం జరిగింది. ఈ విషయమై పోలీసులను వివరణ అడుగగా తమకు ఫిర్యాదు రాలేదని వారు తెలిపారు.

# పరమ పవిత్ర స్నేహబంధం

1930 దశకంలో హాల్మార్క్ కార్డుల వ్యాపారి 'జోయ్ హాల్' ప్రవేశ పెట్టిన స్నేహ దినాన్ని 1958 నుంచి పెరుగ్వే 'అంతర్జాతీయ స్నేహ దినం (ఇంటర్నేషనల్ ఫ్రెండ్షిప్ దే)'గా పాటించడం ప్రారంభించింది. 2011 నుంచి ఐరాస కూడా అంతర్జాతీయ స్నేహ దినాన్ని 30 జూలైన పాటించడానికి నిర్ణయం తీసుకున్నది. త్యాగానికి నిలువెత్తు నిదర్శనం స్నేహం. అవధులు లేని స్నేహాన్ని ఆస్వాదించడం ఓ నేర్పు. మనసులో మాటను, సుఖదుఃఖాలను పంచుకోవడానికి, మనసును తేలిక పరుచుకోవడానికి ఓ అద్భుత నేస్తం కావాలి. అమ్మ రొమ్ము పాల వలె స్నేహ హస్తం కూడా స్వచ్ఛమైంది, పవిత్రమైందని మనకు తెలుసు. స్నేహితులు లేని వారు ఎక్కడా ఉండరు. ప్రాణమిత్రులను కలిగి ఉండడం ఓ అదృష్టం. అదో దేవుడిచ్చిన అపురూప వరం. స్నేహబంధానికి కులమతాల విబేధాలు లేవు, ఆర్థిక అంతరాలు ఉండవు. అంతర్జాతీయ స్నేహ దినం-2024 థీమ్: స్నేహ బంధాన్ని గుర్తు చేసుకోవడం, ప్రాణమిత్రులను కలుసుకోవడం, ఉల్లాసంగా ప్రకృతిలో మిత్రులతో గడపడం, కలిసి భోజనాలు చేయడం, స్నేహితునికి కృతజ్ఞతలు తెలపడానికి వేదికగా ప్రతి ఏటా 30 జూలైన ఐరాస అంతర్జాతీయ స్నేహ దినాన్ని జరుపుకోవాలని నిర్ణయించింది. ఆగష్టు తొలి ఆదివారం, అనగా 04 ఆగష్టు 2024న ప్రపంచ దేశాలు 'స్నేహ దినం' పాటించుట కూడా చూస్తున్నాం. 2024 అంతర్జాతీయ స్నేహ దినం థీమ్గా "సరిహద్దులు దాటి స్నేహ బంధాలు (సెలెబ్రేటింగ్ బాండ్స్ ఎక్రాస్ బార్డర్స్)" అనబడే థీమ్ను తీసుకొన్నారు. వ్యక్తుల మధ్యనే కాకుండా ఇరుగుపొరుగు, ప్రాంతాలు, దేశాల మధ్య కూడా స్నేహ వాతావరణం పెరిగితేనే విశ్వ శాంతి కపోతం స్వేచ్ఛగా ఎగురుతుంది. ఈ రోజున ఫ్రెండ్షిప్ బ్యాండ్లు ధరించడం, గ్రీటింగ్ కార్డులు/కానుకలు పంచుకోవడం, ప్రకృతి ఒడిలో ఆనందంగా గడపడం, కేకులు కట్ చేయడం, మిఠాయిలు పంచుకోవడం లాంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఓ అంతర్భాగం స్నేహం:

'నీ స్నేహితులెవరో తెలిస్తే నీ వ్యక్తిత్వాన్ని అంచనా వేయవచ్చునే' నినాదం మనకు విధితమే. స్నేహం జీవితంలో ఓ అంతర్భాగం. కుటుంబ సభ్యులు, సమీప బంధువులతో పంచుకోలేని పలు రహస్యాలకు కూడా స్నేహితులతో పంచుకోవడం, సలహాలు తీసుకోవడం, మనసులో భావాలను పంచుకోవడం జరుగుతుంది. స్నేహ బంధం భర్తీ చేయలేని అద్వితీయ భావన. సద్గుణాలు కలిగిన ప్రాణమిత్రులను పొందడం ఓ అదృష్టం. స్నేహితుడు బాధలో ఉపశమన లేపనంగా, సంతోషాన్ని రెట్టింపు చేసే చెలిమి చెలిమగా, ప్రమాదంలో ఆపన్న హస్తంగా, జారినపుడు ఊత కర్రగా, ఎదుగుదలలో పారాచూట్గా, ఆనందసాగర సృష్టికర్తగా, ఒత్తిడిని హరించే మృదు స్పర్శగా, అనారోగ్యంలో ఔషధంగా, మండుటెండలో మహావృక్ష నీడగా, నిరుత్సాహ వేళ ప్రేరణ కలిగించే అమృత హస్తంగా, ప్రతి పశ్నకు సరైన సమాధానమైన 'పవిత్ర స్నేహబంధం' బహు విధాలుగా ఉపయోగపడుతున్నది. హృదయాలను గెలిస్తే సంతోషాల ఆకాశంలో విహరించ వచ్చు. సుఖాలను, స్వార్థాలను, లాభాలను మాత్రమే కోరుకునేది స్నేహం అసలే కాదు. జీవితాంతం మన వెంట వచ్చే అపురూప నిధి స్నేహం. పిల్లల నుండి పండు ముసలి వరకు స్నేహితుడు లేని వ్యక్తులు కనిపించరు. అందమైన స్నేహ భావానికి జంతువులు కూడా మినహాయింపు కాదు. దేవుడిచ్చిన అమూల్య వరమైన స్నేహంలో స్వార్థ బుద్ధికి తావు ఉండదు. వర్ణ వర్గ జాతి విభేదాలను మరిపించి మానసికంగా ఏకం చేయగల అపారశక్తి స్నేహానికి ఉంటుంది. సంతోషాన్ని పంచుకునే వారు సాధారణ స్నేహితులైతే, దుఃఖంలో కన్నీటిని దుడిచే హస్తలే అసలైన స్నేహితులు అవుతారు. అందరికీ అనేకులు స్నేహితులు ఉంటారు, కాని కొందరు మాత్రమే ప్రాణమిత్రులు ఉంటారనేది వాస్తవం. స్నేహానికి దూరాలు, కంచెలు, సరిహద్దులు అడ్డురావు. స్నేహబంధం పరమ పవిత్రమని, స్నేహ హస్తాన్ని కోరుకోవడం, స్నేహహస్తాన్ని అందించడం మనందరి కర్తవ్యమని తెలుసుకుందాం. స్నేహానికి ఇవ్వడం మాత్రమే తెలుసు, తీసుకోవడాన్ని ఆశించదు. అపురూపమైన స్నేహాన్ని ఆసాంతం ఆస్వాదిద్దాం, ఆనందతీరాలు విహరిద్దాం.

# బోనాల వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 29: అల్వాల్లోని సుభాష్ నగర్ వెంకటాపురంలోని ఆలయాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలు చేకూరాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ నాయకులు డివి కన్వీనర్ కృష్ణగౌడ్, ఎ బ్లాక్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, శివకుమార్ , కేబుల్ శేఖర్, బిఎన్ రమేష్, సంజీవ్, సాయినాథ్, నరేష్ , నంద, భాస్కర్, వెంకట్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం



## ఖర్జూరాల ప్రయోజనాలు..

ఖర్జూరాల వల్ల కలిగే ఎన్నో ప్రయోజనాలను పొందాలంటే... కనీసం ఒక పదిరోజులపాటు లేదా నెల రోజుల పాటు క్రమం తప్పకుండా ప్రతి రోజు నాలుగయిదు తినాలి. డయాబెటిస్ ఉన్న వారు మాత్రం వైద్యుల సలహా మేరకు మాత్రమే వీటిని తీసుకోవాలి. ఖర్జూరాలు చూడటానికి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. రుచికి కూడా చాలాబాగుంటాయి. అందుకే వీటిని ఎక్కువ గా అందరూ ఇష్టపడతారు. ఖర్జూరంలో ఉన్న పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని ఆయుర్వేదంలో వీటిని ఔషధాల తయారీలోనూ తరుచు ఉపయోగిస్తారు. రోజూ కొద్ది మొత్తంలో ఖర్జూరం పండ్లు తింటే.. ఆరోగ్యానికి ఎంతో మంచి జరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరం తింటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలుఉంటాయో తెలుసుకుందాం.. గుండెకు బలం..ఖర్జూరాలు తింటే గుండె ఆరోగ్యానికి మేలుచేస్తాయి. ఖర్జూరంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ధమని కణాల నుంచి కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, ఇంకా తొలగించడంలో సహాయపడతాయి. ఖర్జూరం తినటం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండెపోటు, హైపర్‌టెన్షన్ , స్ట్రోక్ వంటి సమస్యలు రాకుండా ప్రమాదం తగ్గుతుంది. ఖర్జూలంలో,పోటాషియం పుష్కలంగా ఉంటుంది.ఇది హార్ట్‌బీట్, బీపీని నార్మల్ స్టేజ్ లో ఉంచుతుంది.కండరాలు బలంగా, దృడంగా ఉంటాయి.. ఖర్జూరంలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలు బలంగా ఉండటానికి సహాయపడుతుంది. ఖర్జూరంలో ఉండే. పోటాషియం, ఫాస్ఫరస్, సెలీనియం, కాపర్, మాంగనీస్ వంటివి ఎముకలు గుల్లబారటం, కీళ్లు అరగటం వంటి ఎన్నో సమస్యలు ఎముకల సమస్యలు రాకుండా రక్షిస్తాయి.సంతానోత్పత్తి సామర్థ్యం..మగవారిలో సంతానోత్పత్తి సామర్థ్యం పెంచడానికి ఖర్జూరాలు సహాయపడతాయి. ఖర్జూరం తింటే స్పెర్మ్ నాణ్యత పెరుగుతుంది.మెరుగైన జ్ఞాపకశక్తి..ఖర్జూరాల్లో ఉండే విటమిన్ 'బి6' వల్ల మెదడు చురుగ్గా, చాలాకీగా పనిచేస్తుంది. మెదడును ఒత్తిడి, వాపు నుంచి రక్షించవచ్చు. ఖర్జూరాలను ప్రతి రోజూ తింటే.. నాడీ వ్యవస్థను ప్రభావితం చేసే.. న్యూరో డీ జెనరేటివ్ వ్యాధి నుంచి దూరంగా ఉండొచ్చు. ఖర్జూరం తింటే జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.

## రేగిపండు ఆరోగ్యానికి చేసే మేలు..

రేగి పండులో ఇన్ని అద్భుతమైన ఔషధ గుణాలు ఉండటం వల్ల అనేక వ్యాధులను తగ్గించడంలో దివ్యఔషధంగా ఉపయోగపడుతుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.రేగి పండును ప్రతి రోజు తీసుకున్నట్లయితే మీ కడుపుకు సంబంధిత సమస్యలన్నీ తగ్గిపోతాయి. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మీకు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రేగి పండులోఐరన్, పొటాషియం ,కాల్షియం, జింక్, విటమిన్ బి12 ,వంటి పోషకాలు చాలా ఉన్నాయి. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి చాలా బాగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉన్న ఔషధ గుణాలు మీ శరీరంలో ఉండే



రోగ నిరోధక శక్తిని పెంచడానికి చాలా అద్భుతంగా ఉపయోగపడుతుంది. రేగి పండులో ఇన్ని అద్భుతమైన ఔషధ గుణాలు ఉండటం వల్ల అనేక వ్యాధులను భారీ నుండి తగ్గించడంలో దివ్య ఔషధంగా ఉపయోగపడుతుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది రేగి పండును ప్రతిరోజు గనుక తీసుకున్నట్లయితే మీ కడుపు సంబంధ సమస్యలన్నీ తగ్గిపోతాయి ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మీకు జీర్ణక్రియ సమస్యలను తగ్గించి జీర్ణ క్రియను మెరుగుపరచడంలో చాలా బాగా ఉపయోగపడుతుంది.

గ్యాస్ ట్రబుల్ మలబద్దకం అజీర్ణ సమస్యతో బాధపడేవారు రేగుపండును ఆహారంలో చేర్చుకున్నట్లైతే ఈ సమస్యలన్నీ తగ్గిపోతాయి.కడుపు నొప్పిని,నొప్పులను తిమ్మిర్లను మొదలైన వాటిని తగ్గించడంలో చాలాబాగా సహాయపడుతుంది. రేగి పండులో మెగ్నీషియం అధికంగా ఉండడం వల్ల మెదడుకు సంబంధించిన ఉండే సమస్యలు ఏమైనా ఉంటే కూడా తగ్గిపోతాయి.ఇది శరత్నం ఉత్పత్తి చేయడంలో బాగా ఉపయోగపడుతుంది మానసిక సమస్యలతో బాధపడేవారు కూడా రెగ్యులర్గా రేగి పండ్లను తీసుకున్నట్లయితే మీ మెదడుకు సంబంధించిన ఆరోగ్యాన్ని బలంగా ఉంచుకోవచ్చు.

## కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు ఏం తినాలి?



కిడ్నీల్లో రాళ్లు ఉన్నవారు కచ్చితంగా చాలా జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా తినే ఆహారంలో ఖచ్చితంగా శ్రద్ధ చూపించాలి. లేదంటే కచ్చితంగా చాలా నష్టపోతారు. ఈ సమస్య ఉన్నవారు శరీరాన్ని కచ్చితంగా హైడ్రేట్ గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అందుకే వీళ్లు నీటిని పుష్కలంగా తాగడంతో పాటుగా ఇతర ద్రవాలను కూడా కచ్చితంగా తాగాలి. వీళ్లు ప్రతిరోజూ రెండు నుంచి మూడు లీటర్ల నీటిని తాగాలి.అలాగే వీళ్లు కాల్షియాన్ని కూడా పుష్కలంగా తీసుకోవాలి. ఇందుకోసం పాల ఉత్పత్తులు, ఆకుకూరలను బాగా తినాలి. మీరు కాల్షియాన్ని తక్కువగా తీసుకుంటే మీ మూత్రంలో ఆక్సలేట్ లెవెల్స్ పెరుగుతాయి. అలాగే పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ ప్రోటీన్ కలిగిన ఆహారాలను తినండి. ఇక సోడా టేస్టీగా ఉంటుంది. కానీ ఇది మీ మూత్రపిండాల్లో రాళ్ల సైజును మరింత పెంచుతుంది. ఈ సోడాలో ఉండే ఉండే ఫాస్పోరిక్ యాసిడ్ కిడ్నీ స్టోన్స్ ఏర్పడటాన్ని మరింత పెంచుతుంది.కాబట్టి దీన్ని తీసుకోవద్దు.సిట్రస్ పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. ఈ సిట్రస్ పండ్లు ఆరోగ్యానికి మంచివే అయినా.. వీటిని ఎక్కువగా తింటే ఆక్సలేట్ ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. కాబట్టి కిడ్నీలో రాళ్లు ఏర్పడితే వీటిని తినడం మానేయండి. ఉప్పును చాలా వరకు తగ్గించాలి. ఎందుకంటే ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను తింటే మూత్రపిండాల్లో రాళ్లు మరింత పెరుగుతాయి. అదనపు సోడియం కాల్షియం ఏర్పడటాన్ని పెంచుతుంది. అందుకే కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు జంక్ ఫుడ్, పిజ్జా, బర్గర్ వంటివి తినకూడదు.కిడ్నీలో స్టోన్స్ ఉన్నవారు పొరపాటున కూడా ఆల్కహాల్ ను తాగకూడదు. ఎందుకంటే ఇది శరీరంలో వాటర్ లెవెల్స్ ను తగ్గిస్తుంది. అలాగే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది.

## వర్షాకాలంలో మొక్కజొన్న తింటే..

మొక్కజొన్నలో ఇనుము, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు దీనిలో విటమిన్ ఏ, విటమిన్ బి కాంప్లెక్స్ లు కూడా అధికంగా ఉంటాయి వర్షా కాలంలో కాల్చిన మొక్కజొన్న పొత్తు తింటే చాలా ఆరోగ్యప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాల్చిన మొక్కజొన్నను మనం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా ఉపయోగకరంగా ఉంటుంది. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. ఇది మన శరీరం ఆరోగ్యాంగా ఉండడానికి మంచి ప్రయోజనాలను అందిస్తుంది. ఈ మొక్కజొన్న పొత్తు తింటే మన రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. మొక్కజొన్న మలబద్దకం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడానికి కూడా బాగా సహాయపడుతుంది. మొక్కజొన్నలో ఎక్కువ మొత్తంలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఒక్క కాల్చిన మొక్కజొన్నను తింటే మలబద్దకం నుంచి ఉపశమనం కలుగుతుంది. అయితే దీన్ని మీరు ఉడకబెట్టి కూడా తినొచ్చు మొక్కజొన్నలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు చాలా పుష్కలంగా ఉంటాయి. ఇవి మన కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి.కంటి చూపును కూడా మెరుగుపరచడంలో బాగా ఉపయోగపడుతుంది.వీటిని మన డైట్ లో చేర్చుకుంటే కంటిచూపు బాగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు ఇది ఎలాంటి కంటి సమస్యలు రాకుండా కూడా కాపాడుతుంది. కాల్చిన మొక్కజొన్నను తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుందని



ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల హార్ట్ ఎటాక్ రిస్క్ తగ్గుతుందట. అలాగే గుండె ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మొక్కజొన్నలో విటమిన్ సి, బయోఫ్లవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, ఫైబర్ వంటి లక్షణాలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. మొక్కజొన్నలోని ఈ లక్షణాలు శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి బాగా సహాయపడతాయి. మొక్కజొన్నల్లో ఫాస్పరస్, మెగ్నీషియం, ఐరన్ వంటి గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఎముకలను బలోపేతం చేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. దీనిని తింటే ఆర్థరైటిస్ నొప్పులు కూడా తగ్గిపోతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మొక్కజొన్నలో విటమిన్ ఎ, విటమిన్ సి తో పాటుగా ఇతర యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి.

## పొద్దున్నే ఈ డ్రింక్ తాగితే ఏ జబ్బు రాదు?

దాల్చిన చెక్క నీరు ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు కలిగిస్తుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహాలు లేవు. అందుకు పొద్దున్నే అల్పాహారానికి ముందు ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుంది. ఇంకా అలా కాకున్నా పడుకునే ముందు తాగిన కూడా ఆరోగ్యానికి ఇది చాలా మంచిదే.. అయితే.. దాల్చిన చెక్క నీటిలో ఒక టీస్పూన్ తేనె లేదా నిమ్మరసం కలిపి తాగడం వల్ల శరీరానికి ఇంకా ఎన్నో రకాల ప్రయోజనాలు అనేవి అందుతాయి. ఈ దాల్చిన చెక్క నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తనాళాల్లోని చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.ప్రతి రోజూ కూడా ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీటిని తాగడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. అంతే




కాదు, మెదడు సంబంధిత అల్జీమర్స్ వ్యాధి ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.అలాగే ఈ దాల్చిన చెక్కలో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇంకా అలాగే దాల్చినచెక్క నీరు శరీరంలో మంటను తగ్గించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.శరీర బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారికి, బరువు తగ్గాలనుకునే వారికి దాల్చిన చెక్క నీటిని తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది.. ఈ నీరు ఆకలిని తగ్గించడానికి, కొవ్వును వదిలించుకోవడానికి బాగా ఉపయోగపడుతుంది. ఈ దాల్చిన చెక్క నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.. కడుపు ఉబ్బరాన్ని కూడా నియంత్రిస్తుంది. అలాగే గ్యాస్, అజీర్తిని నివారిస్తుంది. ఈ దాల్చిన చెక్క నీటిని రోజూ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్క నీటిని ప్రతిరోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు అందుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు .కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నందు వలన దాల్చిన చెక్క నీటిని రోజువారీ తీసుకోవడం ఆరోగ్యానికి చాలా అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి.

## బరువు తగ్గాలని అన్నం మానేస్తున్నారా..

ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో చాలామంది ప్రజలు ఎలాంటి శారీరక శ్రమ లేకుండా జీవితాలను గడుపుతున్నారు. దీనివల్ల వారి బాడీలోని ఫ్యాటు, కేలరీలు ఖర్చు కావడం లేదు.వాటిని ఖర్చు చేయకపోవడం వల్ల అవి బాడీలో స్టోర్ అయిపోయి లావుగా తయారవుతున్నారు. దీనికి తోడు ఆయిలీ ఫుడ్స్ తినడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోతోంది. ఈ స్థూలకాయం సమస్య గుండెజబ్బులకు, డయాబెటిస్ వంటి రోగాలకు కారణం అవుతుంది. ఇలా ఊబకాయంతో సఫర్ అవుతున్నవారు త్వరగా వెయిట్ లాస్ కావాలని ప్రయత్నిస్తుంటారు. ఎవరు ఏం చెప్పినా అది ఫాలో అయిపోతుంటారు. సాధారణంగా వెయిట్ తగ్గాలంటే అన్నం తినడం మానేయాలని చాలామంది సూచిస్తారు. అన్నానికి బదులుగా సిరి ధాన్యాలు తినడం మొదలు పెట్టాలని సలహా ఇస్తారు. పొట్టి కూడా తినమని చెబుతారు. అయితే ఈ సలహాని పాటించే ముందు ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. అదేంటంటే సిరి ధాన్యాలు చాలా పోషక విలువలు కలిగిన ఆహారాలు. అయినా ఒక్కసారిగా అన్నం మానేసి వీటిని తినడం మొదలు పెడితే బాడీ అడ్జస్ట్ కాకపోవచ్చు. శరీరానికి అవసరమైన పోషకాలు, కేలరీలు లభించకపోవచ్చు. ఫలితంగా అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నిజం చెప్పాలంటే అన్నం తినడం పూర్తిగా మానేసినంత మాత్రాన బరువు తగ్గిపోరు. వైట్ రైస్‌లో మన శరీరానికి కావలసిన పోషకాలు,



పిండి పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే అన్నం తినడం పూర్తిగా మానేయకూడదు. త్వరగా వెయిట్ తగ్గాలని సడన్‌గా డైట్ చేంజ్ చేయకూడదు. ఒక క్రమ పద్ధతిలోనే వెయిట్ తగ్గడానికి ట్రై చేయాలి ఒక్కసారిగా అన్నం తినడం మానేయడం మళ్ళీ ఒకసారిగా అన్నం తినడం స్టార్ట్ చేయడం చేస్తే బరువు తగ్గడం మాట అటు ఉంచితే అనారోగ్యాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన బాడికి కార్బోహైడ్రేట్స్ చాలా అవసరం కాబట్టి అన్నం తినడం పూర్తిగా మానేయకూడదు. నిదానంగా తగ్గే మార్గాలను మాత్రమే ఫాలో కావాలి.

## అల్యూమినియం కవర్స్‌లో ఉంచిన ఆహారాన్ని తింటున్నారా..

ఆహారాన్ని ఎక్కువసేపు వేడిగా ఉంచడానికి అల్యూమినియం ఫాయిల్‌ను ప్యాకింగ్ చేయడానికి రెస్టారెంట్లతో పాటు.. ఇళ్లలో కూడా ఉపయోగిస్తున్నారు. అల్యూమినియం కవర్స్‌లో చుట్టబడిన రోటీస్ కానీ.. ఇతర వస్తువులు చాలా సమయం పాటు వేడిగా, తాజాగా ఉంటాయి. అయితే అల్యూమినియం కవర్స్ వాడకం మన ఆరోగ్యానికి మంచిదేనా..? ఇప్పుడు తెలుసుకుందాం. ఆహారాన్ని వండడానికి అల్యూమినియం పాత్రలు, ప్యాకింగ్‌కు అల్యూమినియం ఫాయిల్‌లు విరివిగా వినియోగిస్తున్నారని..



అయితే ఇది మన ఆరోగ్యానికి అనేక హాని చేస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అల్యూమినియం మన ఆరోగ్యానికి హానికరం అనే దానిపై అనేక పరిశోధనలు చేశారు. ఆహారాన్ని పండించే నేల, వంట చేయడానికి, ప్యాకింగ్ చేయడానికి ఉపయోగించే పాత్రల ద్వారా అల్యూమినియం మన శరీరంలోకి చేరుతోంది. అది మలం, మూత్రం ద్వారా అటువంటి పదార్థాలను బయటకు పంపినప్పటికీ.. శరీరంలో అధికంగా అల్యూమినియం ఉంటే తీవ్రమైన దుష్ప్రభావాలకు దారి తీస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈజిప్టులోని ఐన్ షామ్స్ యూనివర్సిటీ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ ఘడా బస్సియోని మాట్లాడుతూ.. మన వంటగదిలో ఉండే అల్యూమినియం శరీరంలోకి ఏదో విధంగా చేరుతుంది.

దీంతో.. అల్యూమినియంకు ఎక్కువగా గురికావడం వల్ల శరీరంలో గందరగోళం, కండరాల బలహీనత, ఎముకల నొప్పి, మూర్ఛ, నెమ్మదిగా ఎదుగుదల (పిల్లల్లో) మొదలైనవి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అంతేకాకుండా.. అల్యూమినియం పాత్రలు లేదా పాన్‌లలో వండే ఆహారం కంటే.. అల్యూమినియం కవర్స్?లో ఆహారాన్ని ఉంచడం చాలా ప్రమాదకరమని అంటున్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net